SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 218

విజయవాడ, సోమవారం 11-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	62-00	44-00
6 నెలలు	31-00	22-00
3 నెలలు	15-50	11-00
1 నెల	5-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

శ్రీ వాణీసాహిత్యపజిల్ నెం. 15 కీసొల్యూషన్

అడ్డము: 1. అజంతా 3. కౌముది 6. నివంతి 7. ముక్తాకర్షము 9. భవ్యము 12. కుమ్మజ 14. నిర్జరుడు 16. పర్వతి 17. భాగీరథి 19. నదిని 20. రతి 21. రథము 22. ఖ 23. కంచము. నిలువు: 1. అజ్జాలు 2. లవి 3. భావితి 4. ధన్యము 5. లోభము 8. హారతి 10. బొమ్మ 11. అని 13. ఫణి 15. యదనిక 16. పతి 18. నిర్వాణము 19. నర్తకి 20. రాతుంట.

గమనిక: వికేతల లిస్టు వంయువారు 30 పై. పోస్టేజి పంపి తెప్పించుకొనవలెను. మే నేజరు,

శ్రీ వాణీ సాహిత్య పజిల్స్, వరంగల్-2 (A.P.)

అయూబ్ ఖాన్‌పై కాల్పులు

పెషావర్ సభలో సంఘటన

పాకిస్తాన్ అధ్యక్షునికి కొద్దిలో ప్రమాదం తప్పిన వైనం

కరాచీ, నవంబర్ 10:

పెషావర్ బహిరంగ సభలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్‌పై ఎవరో రెండుసార్లు కాల్పులు జరపగా, ఆయన గాయపడకుండా కొద్దిలో తప్పించుకున్నారని యీ సంఘటనను ప్రత్యక్షంగా చూసినవారు కొందరు చెప్పారు.

ఈ సందర్భంలో పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా తెలిసింది.

పాకిస్తాన్ రేడియో ప్రకటన

యు.ఎస్.ఐ. వార్తా సంస్థ ఇలా తెలియజేస్తున్నది: అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌పై కాల్పులు జరిపిన వ్యక్తి యువకుడని, నల్లటి సూటు ధరించి ఉన్నాడని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది. రిక్షాలోయిన ఒక సుబేదార్ అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించాడు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సభలో మాట్లాడడానికి లేచిన వెంటనే కొంత దూరంనుంచి రెండు పార్శ్వతుపాకి కాల్పులు వినిపించాయి.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మంత్రివర్గంలోని ఖాన్ అబ్దుల్ గఫూర్‌ఖాన్ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ అయూబ్ తమ ప్రసంగంలో, పాకిస్తాన్‌పట్ల భారత్ 'దురుద్దేశ్యాల'ను గమనించి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్నేహపూర్వకమైన పొరుగు దేశంగా ఉండాలని భారత్ వాంఛించడం లేదని, అందువల్ల పాకిస్తాన్ అప్రమత్తంగా, రక్షణ జాగ్రత్తలో ఉండాలని ఆయన ప్రజలను కోరారు. భారత్ ఆయుధాలను సమకూర్చుకొంటున్నదని, ఈ సన్నాహం పాకిస్తాన్‌ను ఉద్దేశించి చేస్తున్నదేనని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఉనికిని నాశనం చేయడమే భారత్ ఉద్దేశ్యమని ఆయన ఆరోపించారు.

కాల్పులు జరిపిన వ్యక్తిని ప్రజలు చంపబోగా, అతన్ని పోలీసులు అప్పగించవలసిందని అయూబ్‌ఖాన్ విజ్ఞప్తి చేశారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

కృత్రిమ కనుగుడ్డు అమర్చే ఆపరేషన్

ప్రపంచంలో మొదటిసారిగా

కెనడాలో నిర్వహణ

టోరెంటో, నవంబరు 10: ప్రపంచంలో మొట్టమొదటిసారిగా కనుగ్రుడ్డు మార్పిడి ఆపరేషన్ జరిగిన టోరెంటో నివాసికి వచ్చే గురువారంనాడు ఒక కంటికి చూపు రాగలదని భావిస్తున్నారు.

గార్డన్ షెవర్డ్ అనే 49 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి 22 సంవత్సరాలుగా పూర్తిగా అంధుడు. అతడికి గత బుధవారంనాడు డా. బెర్నీ జుకర్ ఆయన అసిస్టెంటు డా. హెరాల్డ్ స్టేన్ ఆపరేషన్ జరిపారు. ఈ ఆపరేషన్ 52 నిముషాలపాటు జరిగింది

ఆపరేషన్ మధ్యలో షెవర్డ్ ఒక్కసారిగా, డాక్టర్, నాకు చూపు వచ్చింది అని అరిచాడట. షెవర్డ్ కంటికి ఒక ప్లాస్టిక్ గ్రుడ్డును అమర్చారు.

కెమెరాలోని అద్దం పనిచేసే పద్ధతిలో డా. జుకర్ ఒకకృత్రిమకనుగ్రుడ్డును తయారు చేశారట.

టాల్‌బర్ట్‌కు ఢిల్లీలో ఘన స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 10: లైబీరియా ఉపాధ్యక్షుడు డాక్టర్ విలియమ్ టాల్‌బర్ట్‌కు నేడిక్కడ పాలం విమానాశ్రయంలో ఘన స్వాగత మివ్వబడింది.

భారత నైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఆయన బొంబాయినుంచి ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ టాల్‌బర్ట్‌కు ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర మంత్రులు, దౌత్య ప్రముఖులు, ఢిల్లీ మేయర్ శ్రీ హన్స్ రాజగుప్తా స్వాగతమిచ్చారు. అభినందనల లాంచనాలైన తర్వాత తమ ప్రసంగంలో, ఉభయ దేశాల ఉపాధ్యక్షులు భారత లైబీరియాలను సన్నిహితం చేస్తున్న సమిష్టి ఆశయాలు, లక్ష్యాలు, ఆశల గురించి ప్రసంగించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి స్వాగతోపన్యాసమిస్తూ, ఉభయ దేశాల సమిష్టి ఆశయాలను గురించి నొక్కి చెప్పారు. పటిష్టమైన రాజకీయ వ్యవస్థను రూపొందించినందుకు ఆయన లైబీరియా అధ్యక్షునికి నివాళులర్పించారు.

లైబీరియా అధ్యక్షుడు టబ్‌మన్ రాజనీతిజ్ఞత, దూరదృష్టి ఉత్తేజకరమని ఆయన అన్నారు.

ఆ తర్వాత డాక్టర్ టాల్‌బర్ట్ కారులో రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు. ఆయన అక్కడే బసచేస్తారు. (యు. ఎస్. ఐ.)

కరాచీయూనివర్శిటీ నిరవధికంగా మూసివేత

కరాచీ, నవంబరు 10: రావల్పిండిలో చెలరేగిన విద్యార్థుల ఆందోళన కరాచీలోకూడా చెలరేగవచ్చుననే భావంతో, నేడు కరాచీ విశ్వవిద్యాలయాన్ని తిరిగి ఉత్తర్వు చేసేంతవరకు మూసివేశారు. రావల్పిండిలో గురువారంనాటినుంచీ వరుసగా 3 రోజులు జరిగిన విద్యార్థుల ఆందోళనలో పోలీసు కాల్పుల వలన ముగ్గురు చనిపోవటం జరిగింది.

అక్టోబరు నెల మధ్యనుంచి కరాచీలో విద్యార్థులు అప్పుడప్పుడు సమ్మెలు జరుపుతున్నారు.

———:o:———

అమెరికాలో మిశ్రమ ప్రభుత్వం

నిక్సన్ యోచన

కీబిస్కయిస్, ఫ్లోరిడా, నవంబర్ 10: అమెరికా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో అతిస్వల్ప మెజారిటీతో తాను గెలుపొందినందువల్ల కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తన యిష్ట ప్రకారం నడచుకోవటానికి పెక్కు అవకాశాలు వున్నాయని అధ్యక్షునిగా ఎన్నికయిన రిచర్డ్ నిక్సన్ భావిస్తున్నట్లు ఆయనకు సన్నిహిత సంబోదారులొకరు వెల్లడించారు.

మెజారిటీ చాలా స్వల్పంగా వుండడం మూలాన ఏవర్గం లేదా కూటమి మాటకు కట్టుబడి వుండనవసరంలేదని శ్రీ నిక్సన్ అభిప్రాయ పడుతున్నారు. అంతే కాకుండా "కొత్త మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయ దలచుకున్నారు. అమెరికా పంథాపట్ల అసంతృప్తి చెందిన వారిని ప్రతినిధుల సభలోను, సెనెట్‌లోను మెజారిటీలో వున్న డెమొక్రటిక్ పార్టీకి చెందిన సభ్యులను ఆయన ప్రభుత్వంలోకి తీసుకోవచ్చు.

శ్రీ నిక్సన్ తన ప్రత్యర్థి అయిన శ్రీ హంఫ్రీ గతక్రిస్మస్ వారంనాడు హోటలొకటిలో కలుసుకొన్నప్పుడు ఈ మిశ్రమ ప్రభుత్వం గురించి ఆలోచన ప్రారంభమయివుండవచ్చు.

——:o:——

ఆంధ్రలో ఫెరరే మకాంపై ఆశ్చర్యం

హైదరాబాద్, నవంబరు 10: మహారాష్ట్రంలో ప్రముఖ నాయకుడిగా పరిగణించబడిన ఫాదర్ ఫెరరే, ఆంధ్రప్రదేశ్‌కు ప్రమాదకారి కాక పోవడం వల్ల జనసంఘం నాయకుడు శ్రీ బాలరాజ్ మధోక్ నేడు తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

ఏమైనప్పటికి, ఫాదర్ ఫెరరే వల్ల ఎలాంటి దుష్ఫలితాన్ని అనుసరించాలన్న విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రజలు నిర్ణయించుకోవలసి వున్నదని కూడా ఆయన నేడిచ్చిన విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఆంధ్రలో మార్క్సిస్టులు

సభ్యత్వం తగ్గుదల

ఖమ్మం, నవంబర్ 10: శ్రీ టి. నాగిరెడ్డి నాయకత్వాన ఉగ్రవాదులు చీలిపోవడంతో ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టు పార్టీ సభ్యుల సంఖ్య 15 వేల నుంచి తొమ్మిదివేలకు తగ్గింది.

శ్రీకాకుళం, కడప, మెదక్ జిల్లాలనుంచి మినహా అన్ని జిల్లాలనుంచి రెండు వందల మంది ప్రతినిధులు యిక్కడ జరుగుతున్న రాష్ట్ర సభకు విచ్చేశారు.

మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య సమావేశాలకు ప్రారంభోత్సవం చేశారు.

గూండాలు, భూస్వాములు అత్యాచారాలకు బలి అయిన పార్టీ కార్యకర్తలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సమావేశం వారు తీర్మానించారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపరుస్తూ తీర్మానించారు. సమావేశం నవంబర్ ఆరున ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు జరుగుతుంది.

——:o:——

నగర్ కోయిల్ నుంచి కామరాజ్ పోటీ?

మద్రాసు, నవంబరు 10: సోమవారం మధురైలో జరిగే తమిళనాడు కాంగ్రెసుకార్యవర్గ సమావేశంలో నాగర్‌కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో అభ్యర్థిని ఎన్నిక చేసే అంశం ప్రముఖ స్థానం వహిస్తుంది.

ఎన్నికలో పోటీ చేయడానికి శ్రీ కామరాజ్ అంగీకరిస్తారని ఆయన సన్నిహితవర్గాలవారు పేర్కొంటున్నారు. ఎనవరి ఎనిమిదవ తేదీన పోలింగ్ జరుగుతుంది.

నిక్సన్‌హత్యకు కుట్ర: ముగ్గురు ఎమన్ పౌరుల అరెస్టు

న్యూయార్క్, నవంబర్ 10:

అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన రిచర్డ్ నిక్సన్‌హత్యకుకుట్ర జరిపిన నేరానికి ఎమెన్ దేశస్థులైన ముగ్గురు వ్యక్తులను నిన్న అరెస్టు చేసినట్లు పోలీసు ప్రధాన కార్యాలయం తెలియజేసింది

నిప్పుసాయంత్రం 6గంటలకు న్యూయార్క్ తూర్పుభాగంలోని బ్రూక్‌లిన్‌లో ఒక గృహంలో వీరిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. వీరుముగ్గురు తండ్రికొడుకులు. వారినుంచి పోలీసులు ఎం. 1 సైనిక రైఫిల్, 20 నుంచి 25 దాకా గుండ్లు కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈ నేరస్థులలో ఒకరిపేరు అహ్మద్‌రహీ నామర్. వయస్సు 46 సంవత్సరాలు. 13 ఏండ్ల క్రితం అమెరికా వచ్చాడు. అతని కుమారుడు అహ్మద్‌నమర్ కూడా రెండు సంవత్సరాలుగా ఇక్కడ వుంటున్నాడు. అతని వయస్సు 20 సంవత్సరాలు. రెండవ కుమారుడు హుస్సేన్ నమర్. వయస్సు 18 సంవత్సరాలు.

ఈ సందర్భంలో మరి ఇద్దరిని కూడా ప్రశ్నిస్తున్నారు. వారిని గుర్తించడం ఇంకా జరగలేదు.

బ్రాడ్లిన్ జిల్లా తాత్కాలిక అటార్నీ శ్రీ ఫరియట్ గోల్డెన్ మొదట ఈ అరెస్టులను గురించి వెల్లడించారు. నీగ్రోలు నివసించే మురికివాడ అయిన తూర్పు న్యూయార్క్‌లో ఈ అరెస్టులు జరిగినట్లు మాత్రం ఆయన తెలియజేశారు.

గూడచారి విభాగంవారు వెంటనే ఈ అరెస్టులను గురించి ధృవపరుస్తూ, శ్రీ గోల్డెన్ కార్యాలయం జారీ చేసిన వారంట్లపై వీరిని అరెస్టు చేయడం జరిగినట్లు తెలిసింది.

ఫ్లోరిడాలోనికి బిస్కియాన్‌లో నిక్సన్‌పత్రికా సలహాదారు శ్రీ రాన్‌జిగ్లర్‌ను ఈ విషయంపై ప్రశ్నించగా దీనిని గురించి తనకేమీ తెలియదని అన్నారు.

అబ్దోజిందాని, ఆలీడుందానీ అనే మరో ఇద్దరిని ప్రశ్నలు వేసే నిమిత్తం నిర్బంధంలోకి తీసుకున్నారు.

నిందితులనుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు పంచి చాకులు, ఒకనాటుదాక ఒక కత్తి కలవని పోలీసులు చెప్పారు.

బ్రోక్లిన్ క్రిమినల్ కోర్టుకు చెందిన సివిల్ కోర్టు న్యాయమూర్తి మైకేల్ కాస్టల్ నుంచి పొందిన వారంటులో గూడచారులు కిప్లన్‌కింగ్, లుడిమరెస్ట్, జోసెఫ్ జోయస్. ఆటోర్వోల్లెల్లు వచ్చి నిందితులను అరెస్టు చేశారని శ్రీ గోల్డెన్ చెప్పారు.

నిందితులుముగ్గురు నల్లగావుండి కరాసియస్సవలె కనిపించారు. వేలి ముద్రలు తీసుకునే సమయంలో, గదిలో కూర్చున్న అహ్మద్ మొహం చిటమటలాడుతూ కనిపించాడని, అప్పుడప్పుడు చిరునవ్వుతో తన కుమారుడు ప్రశ్నించబడుతున్న గది వైపు చూడడం సాగించాడని డిటెక్టివ్‌లు చెప్పారు.

ఈ వ్యక్తులలో ఎవరూ కూడా తమ తరపు న్యాయవాదికోసం కోరలేదని జిల్లా అటార్నీ అన్నారు. హత్య చేయడానికి కుట్రపన్నారని, చట్టవిరుద్ధంగా తమవద్ద ఆయుధాలు కలిగి వున్నారన్న నేరాలపై వీరిని అరెస్టు చేశారు.

ఈ కుట్రఎలా ఎలా కమగొన్నదీ, వీరుహత్యా ప్రయత్నానికి ఎప్పుడు పాల్పడినదీ వెల్లడించడానికి పోలీసులు నిరాకరించారు.

భారతపై చైనా పాక్‌ల సమిష్టిదాడి

త్వరలో సంభవమని జనసంఘ్ నాయకుడు బలరాజ్ మధోక్ ప్రకటన

హైదరాబాద్, నవంబరు 10:

భారత సరిహద్దులపై చైనా పాకిస్తాన్‌లు సమిష్టి బహుశా ఆరు నెలలలోనో, అంతకన్నా ముందునో కూడా దాడిచేయవచ్చునని, దీనివల్ల రక్తపాతం తప్పదనీ జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ నేడిక్కడి విలేకరుల ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనడానికి భారతప్రభుత్వం సిద్ధం అవుతున్నదనీ, కానీ ఇందుకు భారతదేశం పూర్తిగా సన్నద్ధం కావాలనీ ఆయన అన్నారు. పాకిస్తాన్ సమస్యకాదగాని, చైనా—పాకిస్తాన్‌ల సమిష్టి దాడి అత్యంత ప్రమాదకరమైనదనీ, దీనిని ఎదుర్కొనడానికి జాతిని సిద్ధం చేయవలసి ఉన్నదనీ శ్రీ మధోక్ అన్నారు.

వియత్నాంలో చైనా యితరులచే యుద్ధం చేయించే రుచి మరిగిందన్నారు. చైనా సాంస్కృతిక విప్లవం పూర్తయిపోయిందనీ, మావో మరల అధికారం గల నాయకుడు అయ్యాడనీ, అందువల్ల తన మిత్ర దేశమైన పాకిస్తాన్‌తో కలసి ఉత్తర సరిహద్దులలో దాడి చేయవచ్చునని అన్నారు. రాజకీయ పరిణీతులనిగాని, సరిహద్దులలో సంచరించే వ్యక్తిగాని శత్రువు పెద్ద సంఘర్షణ రావచ్చునే తాము భావిస్తున్నామని అన్నారు.

అతివాద కమ్యూనిస్టులు, ముస్లిం లీగు పార్టీలు భారత శత్రువుల ఆలోచనలకు దోహదం చేస్తున్నాయన్నారు. పాకిస్తాన్ అనుకూల శక్తులతో కలసి కమ్యూనిస్టులు మత కలహాలను రెచ్చగొడుతున్నారన్నారు.

కేంద్రంతో కేరళ ప్రభుత్వ యిటీవలి సంఘర్షణను ప్రస్తావించి కేరళలో రాష్ట్రపతిపాలన కోసం శ్రీ నంబూద్రిపాద్ కవ్విస్తున్నారనీ, ఈ విధంగా ఆయన వీరత్వాన్ని సాధించి తమ చిక్కుల నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారనీ అన్నారు. కేరళ మాదిరిగా రాష్ట్రాలు తమ అధికారాలను కోరితే, కేంద్రప్రభుత్వానికి స్థానం ఉండదన్నారు. రాష్ట్రాల రాజకీయ స్వరూపం ఏదయినా, కేంద్రాన్ని ధిక్కరించే అధికారం రాష్ట్రాలకి లేదనీ, అలాంటి పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే అధికారం కేంద్రానికి ఉన్నదనీ అన్నారు.

హైదరాబాద్, నవంబరు 10: ఆంధ్రప్రదేశ్ చర్మ పారిశ్రామిక సంఘంవారి రాష్ట్ర సమావేశం డిసెంబరు 19, 20 తేదీలలో అనంతపురంలో జరుగుతుంది.

లైబీరియా ఉపాధ్యక్షుడు డాక్టర్ విలియం ఆర్. టాల్‌బర్ట్ నవంబరు 10నుంచి భారత్‌లో పర్యటిస్తున్నారు.

సాయుధులచే లారీ తరలింపు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సంఘటన

కలకత్తా, నవంబరు 10: 24 పరగణాలలో గత రాత్రి సాయుధులయిన పదిమంది ఒక జనవనార లారీని అటకాయించి తోలుకు పోయారు. లారీలో 22 వేల రూపాయల విలువచేసే సరకు ఉంది.

లారీ డ్రైవరును క్లీనరును కొట్టారు సాయుధులు వచ్చిన జీపులో ఎక్కించారు లారీలో ఉన్న మరి యిద్దరుకు కళ్ళకు గంతలు కట్టారు. కరం పూర్‌నుంచి లారీ కలకత్తాకు వస్తున్నది.

కృష్ణాజిల్లాలో భూసార పరిరక్షణ, పరిశీలన కేంద్రం

— రాష్ట్ర వ్యవసాయశాఖ నిర్ణయం

విజయవాడ, నవంబర్ 10

కృష్ణాజిల్లాలో భూసార పరిరక్షణ సబ్‌డివిజన్‌ను నెలకొల్పనున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి. వి. రెడ్డి అంగీకరించారు.

భూమి ఏ రకానికి చెందిందో పరీక్ష చేయటానికి వ్యవసాయదారులు కొన్ని ప్రయోగాత్మక స్థాయిలో తమ పద్ధతులలో నెలకొల్పి వాటి ఫలితాలను భూమి రకాల విభాగ పరిశీలనద్వారా లభించే ఫలితాలతో పోల్చటానికి భూసార పరిశీలకులకు అందచేయాలని కూడా నిశ్చయించబడింది.

ఈ సందర్భంలో కృష్ణా జిల్లా పరిషత్ ఆధ్వర్యాన ఒక భూసార పరిశీలక కేంద్రాన్ని (సాయిల్ టెస్టింగ్ అబ్జర్వేటరీ) నెలకొల్పాలని సంకల్పించబడింది అని తెలియచేయబడింది.

కృష్ణా జిల్లాలో అధిక వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాన్ని పరిశీలించటానికి జిల్లాకలెక్టరు శ్రీ సి.ఎస్. శాస్త్రి విస్తరితోజు వ్యవసాయశాఖ డైరక్టరు, సాంద్ర వ్యవసాయ ప్రవీణులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయస్థాయి లిస్టులలోను చర్చలు జరిపారు.

ఈ చర్చలలో జిల్లా కలెక్టరు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరక్టరుగారేకాక మరో 20 మంది వ్యవసాయ శాఖ ఉన్నతోద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వ్యవసాయ శాఖ డైరక్టరు ప్రసంగిస్తూ, ఆంధ్రలో ఐ. ఆర్—8 వంటి అధికంగా రాలుబడే అయే వరి వంగడాలు, పెట్రో ప్రాంతపు గోధుమ రకాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సాంకేతిక నిపుణుల బృందాల సహాయాన్ని అందచేసింది. భూసార పరిశీలన, మేలు నిత్రనాల ఉత్పత్తి, పంటను క్రమం తీసి కాలవల్ల జబ్బును అదుపులో పెట్టటం, మేలు రకం వ్యవసాయ పరికరాలు మొదలగు అంశాలలో ఈ ప్రవీణులు తగు సలహా సహాయాలను అందచేస్తున్నారు అని విశదం చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ చావలి శ్రీనివాస శాస్త్రి జిల్లా నెదుర్కొంటున్న కొన్ని సమస్యలను వివరించారు. డెల్టా ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌లో 6 లక్షల యకరాలలో, రాబీసీజనులో 4 లక్షల యకరాలలో వరి సంచిస్తున్నారు. అందువల్ల పంట కాలవలు, మురుగు కాలవలు రిపేరు చేయటానికి ఏ నెలలో కూడా నీరిరకేకుండా ఉంటోంది. ఇందువల్ల మురుగు బాధ తొలగిపోనందువల్ల జిల్లాలో 20 వేల యకరాలు తీవ్రంగా దుష్ప్రభావం పడ్డాయి అన్నారు. ఈ భూమిలో పంట పండదు. ఈ

(మిగతా 2 వ పేజీలో)

బస్సును ఆపి దోపిడి

కోయంబత్తూరు సమీపంలో సంఘటన

కోయంబత్తూరు, నవంబరు 10: ఇక్కడికి 50 మైళ్ళ దూరంలో గల మంతదవల్లివద్ద 50 మంది కర్రలతోను, రాళ్ళతోనున్న ప్రయాణీకుల బస్సును అటకాయించారు. డ్రైవరు, కండక్టరులపై దౌర్జన్యం చేసి, నూటయాభై రూపాయల సొమ్మును, టిక్కెట్లను దోచుకున్నారని ఇక్కడి అధికార వర్గాలకు చేరిన వార్తలనుసరించి తెలుస్తున్నది.

సదిటిపై గాయాలు తగిలిన డ్రైవరును ఉదకమండలం ఆసుపత్రిలో చేర్చారు. కండక్టరు, చెక్కింగ్ అధికారికి ప్రథమ చికిత్స చేశారు. బస్సును కూడా బాగా నష్టపరచారు.

గుంపును చూడగానే డ్రైవరు బస్సును ఆపి ప్రయాణీకులను దిగమన్నాడు. వారు ఎట్టి ప్రమాదం లేకుండా తప్పుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అగ్రవర్ణాల అత్యాచారాల మూలకారణాల పరిశీలన

పార్లమెంటరీ కాంగ్రెస్ కార్యవర్గంలో ప్రధాని ఇందిరాగాంధి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 10:

అగ్రకులాల వారి అత్యాచారాలకు, విశ్వవిద్యాలయాలలో అశాంతికి మూలకారణాలను ప్రభుత్వం పరిశీలించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక వర్గం సమావేశంలో కోరినట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వాహక వర్గం సమావేశానికి ప్రధాని అధ్యక్షత వహించారు.

రేపు లోక్‌సభలో ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానాన్ని ప్రభుత్వం ఎదుర్కొనాలని కార్యనిర్వాహక వర్గం నిర్ణయించింది.

లోక్‌సభ తన ముందున్న చట్టాలకు సంబంధించిన విస్తృత కార్యక్రమానికి శ్రద్ధ వహించడానికి నిలుగా ఈ తీర్మానాన్ని రేపే పరిష్కరించి వేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు.

శాంతిభద్రతల పరిస్థితి, లక్నో, అలహాబాద్, బెనారస్ విశ్వవిద్యాలయాలలో అల్లర్లను గురించి సమావేశం సమీక్ష జరిపింది.

కొన్ని సందర్భాలలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, సెనెట్ సభ్యులకు బాధ్యులైనందున నిరాసక్తంగా ఉంటున్నారని, ఎన్నిక వల్లగాక, గవర్నరు నామినేషన్‌వల్ల ఉపాధ్యక్షులైనవారు చర్యలు గైకొనడానికి సిద్ధపడుతున్నారని విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ అన్నారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

విద్యామంత్రి డాక్టర్ సేన్ విశ్వవిద్యాలయాల్లో అల్లర్లను గురించి ప్రస్తావిస్తూ, అల్లర్లు సంయుక్త సోషలిస్టు పార్టీ, ఆర్.ఎస్.ఎస్. ల పని అని అన్నారు. (యు.ఎస్.ఐ.)



సంస్మరణ

శ్రీ॥ శే॥ కలగర ప్రకాశరావు గారి సంవత్సరీక సంస్మరణ

భార్య, కుమార్తె, కుమార్తెలు మర్వించు శ్రద్ధాంజలి

జననము: 15-7-1914

నిర్యాణము: 23-11-67

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

టెండరు నోటీసు

R. O. C. No. Adv./46/SE/68 తేది 1-11-'68

1. ఈ క్రింద వివరించిన పనులకు తిరుమల, తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే సీలుచేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి. ఈ టెండర్లను సీలుచేసిన కవర్లలో సూపరింటెండింగ్ ఇంజనీరు/ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-I/ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, తిరుమల, తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి తేది 27-11-1968 సా॥ 3-00 గం॥కు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

2. టెండరు డాక్యుమెంట్లు తేది 18-11-1968 నుండి 26-11-1968 వరకు (రెండు రోజులు కలిపి) పని చేయు దినములలో ఆఫీసు వేళలలో ఆయా అయిదుములకు యెదురుగా తెలిపిన ఆఫీసర్ల ఆఫీసులనుండి టెండరు డాక్యుమెంట్ల కాపీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్‌యందు చెల్లించి పారదిన రశీదు రూపాలు పని పొందవచ్చును.

3. టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు. టెండర్లు తిరుపతి యందలి ఆయా ఆఫీసులనుండి టెండరుడాకుమెంటు పొందుటకు తగినమేర్పాట్లు తామే చేసికోవలెను.

పనిమరియు నెం.	పని పేరు	పని విలువ	ధరావతు సొమ్ము	అగ్రిమెంటు ఫారం నమూనా	పని పూర్తి చేయు కాలపరిమితి	టెండరు ఫారం నెం.	టెండర్ల స్వీకరణ తేదీ
1	2	3	4	5	6	7	8
1. T. R. నెం. 191—తిరుమలలో 4 నివాస విభాగములు గల 'బి' టైపు నివాస గృహములు గల బ్లాకు నెం. 4 కట్టుట.	71,750	1800	L.S.	8 నెలలు	10	రు. మూపరిం టెండింగు ఇంజనీరు	
2. T.R. నెం. 192—డిటో—బ్లాకునెం.5కట్టుట.	71,750	1800	L.S.	8 నెలలు	10	,,	
3. T.R. నెం. 193—డిటో—బ్లాకు నెం.6కట్టుట	71,750	1800	L.S.	8 నెలలు	10	,,	
4. T.R. నెం. 194—తిరుమలలో 18 నివాస విభాగములు గల 'డి' టైపు నివాస గృహములుగల బ్లాకు నెం. 5 కట్టుట.	1,83,900	4600	L.S.	18 నెలలు	20	,,	
5. T.R. నెం. 195—డిటో—బ్లాకునెం.6కట్టుట.	1,83,900	4600	L.S.	18 నెలలు	20	,,	
6. T.R. నెం. 196—పుష్కరిణివద్ద 150 K.V.A. (ట్రాన్స్) ఫార్మర్ సబ్‌స్టేషన్‌కు ట్రాన్స్‌ఫార్మర్ సప్లయిచేసి, నెలకొల్పుట.& తిరుమల గోశాలమందు ప్రతి పుష్కరణివరకు 11K.V.ఓవర్‌హెడ్ లైన్లు పాడిగించుట	79,000	1980	L.S.	3 నెలలు	15	,,	
7. T.R. నెం. 197—తిరుపతి ఎస్.వి.యు. జూలజికి లైబ్రరీ భవనము కట్టుట.	2,40,000	6000	L.S.	18 నెలలు	25	,,	
8. T. R నెం. 198—వ్రనుతపు తిరుపతి—తిరువానూరు రోడ్ పైగా 4" మందంగల వాటర్ బౌండ్ మెకాడమ్‌రోడ్ వేయు పని.	51,600	1290	L.S.	3 నెలలు	15	,,	
9. T.R. నెం. 199—హైదరాబాదు నందు బాలాజీ భవనం వద్ద కళ్యాణ మండపము నిర్మించు పని.	4,00,000	10000	L.S.	18నెలలు	25	,,	
0. T.R. నెం. 200—హైదరాబాద్ నందు బాలాజీ భవనం వద్ద టి.టి.డి. అతిథి భవనము నిర్మించు పని.	98,000	2450	L.S.	6 నెలలు	15	,,	
1. T.R. నెం. 20/EE-2 తిరుపతి ఇ.టి.కాలనీలో ఎల్పలి రోడ్డుకు కంకరవేయుట మరియు వల్లి కప్పి వేయుట.	23,500	590	L.S.	3 నెలలు	10	విర్-II	
12. T.R. నెం. 21/EE-2 తిరచానూరు నందలి శ్రీపద్మావతి అమ్మవారిదేవస్థానపు పుష్కరిణి అడుగుభాగమునకు సిమెంటు కాంక్రీటు వేయుట.	39,200	980	L.S.	3 నెలలు	10	—,,—	
13. T.R. నెం. 48/E.E.-I తిరుమల వరాహస్వామి పుష్కరిణి లోనై పునకడకపూడ్చుట.	27,420	690	L.S.	2 నెలలు	10	విర్-II ఎగ్జి క్యూటివ్ ఇంజనీరు 5	
14. T.R. నెం. 49/E.E.-I తిరుమల స్వామిపుష్కరిణిదక్షిణ వైపునగల లోనైపు పడక పూడ్చుట.	34,720	870	L.S.	2 నెలలు	10	—,,—	
15. T.R. నెం. 50/EE-1 తిరుమలయందు రాతిరథం మంటపంవద్ద పెట్రిక్ ట్యాంకునిర్మించుట.	23,550	585	L.S.	3 నెలలు	10	—,,—	
16. T R. నెం. 51/EE-1 తిరుమల గోగర్భము బ్యాకువద్ద పబ్లిక్ లెట్రిన్లు నిర్మించు పని.	23,850	600	L.S.	3 నెలలు	10	—,,—	
17. T.R. నెం. 52/EE-1 తిరుమల ఎం.బి.సి. యోరియూలో 16 వ నెంబరు కాటేజి నిర్మించుట	22,620	565	L.S.	6 నెలలు	10	—,,—	
18. T.R. నెం. 53/EE-1— తిరుమల యందలి శేషాద్రినగర్ పోస్టుఆఫీసువద్ద పబ్లిక్ లెట్రిన్లు కట్టుట.	23,580	590	L.S.	3 నెలలు	10	—,,—	

టి. టి. డి. తిరుపతి, తేది 2-11-68

(సం) వి. శ్రీనివాస ముదలి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్ర పచిత్ర వారపత్రిక చదవండి

నధువు కావలెను

25—26 సం॥ వైదిక బ్రాహ్మణ పిల్ల వారికి తగిన పిల్ల కావలెను. వివరములకు బాక్సు నెం. 3898, c/o ఆంధ్రపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1 వారికి వ్రాయగోరవలెను.

ప్రకటన

ప్రముఖ వ్యాపార సంస్థకు చెందిన బ్రాంచిలకు సేల్స్‌మన్‌లుగా పనిచేయుటకు తగిన వ్యక్తులు కావలెను. 16—11—68 తేదీలోగా పూర్తి వివరములతో 20 పైచి. మూత కవరు జతపరచి దరఖాస్తులు పంపవలెను. బాక్సు నెం.3900, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు—1

వాకిలిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

"ఎస్ కార్ట్ 68" రు. 320 వెల గల ప్రఖ్యాత 3బ్యాండ్, ఆల్ వేవర్డ్, పార్సుబుల్ (లూనస్‌ఫిక్సర్‌ను వెలకు రు. 10 పంపున చెల్లించేవద్దతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము.

Japan Agencies (AP-M-10) P. B. 1194, Delhi—6.

పాదాలలో మేకులా?

చింతపడవద్దు

పాదాలలోని మేకులను నేర్పులో పాగాట్టి స్వస్థత పరచు పైపూతమందు. వెల రు. 1/- స్వయంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.

శ్రీ అంబికా మెడికల్ హాల్

పి.బి. నెం. 300, 19, కుమరప్పముదలి వీధి, (మరుగన్ టాకీస్ సమీపం) మద్రాసు-1. ఫోన్: 37533.

వేలము అమ్మకము

బట్టలగుంట, కడవకుదురు, అప్ యార్డ్ బెజవాడ, తాడేపల్లియందు అమ్మకమునకు గల పనికిరాని బ్రాడ్‌గేజి వాగులు మరియు కోచేలున్నూ మరియు బెజవాడ, భీమవరం, రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ, కృష్ణా కెనాల్, నిడదవోలు మరియు తెనాలి యందున్న వివిధ సెక్షనుల రైలు కమ్మీలున్ను తేది 25—11—68 ఉ. 10 గంటలకు ఆర్. ఆర్. డిపో, తాడేపల్లి (కృష్ణా కెనాల్ జంక్షన్) వద్ద బహిరంగ వేలములో చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 వారిచే విక్రయింపబడును. (కొనుగోలుదారులు వేలమునకు ముందుగా ఆయా స్టేషనులలో సైటు లాట్లను తనిఖీచేసికొని, వేలం తేదీనాడు సైటులేనిస్థలమునకు హాజరుకాగోరడమైనది.

భారత ప్రభుత్వము

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

"అరవంకాడు నందు II మరియు II టైపుల నివాస గృహములు కట్టుటకు, రీటెయినింగ్ గోడలు కట్టుటకు, రోడ్లు వేయుటకు స్థలము శుభ్రము చేయుటకు మరియు మురుగు నీటిపారుదల పనులు చేయుటకు సంబంధించిన పనుల టెండర్లు జారీ చేయుటకై చీఫ్ ఇంజినీర్ దక్షిణ జోన్, మద్రాస్—9 వారిచే దరఖాస్తులు 21—11—68 తేదీవరకు కోరబడ్డాయి. ఎస్టిమేటు విలువ రు. 50 లక్షలు. పని పూర్తి కావలసిన కాలము 30 నెలలు. కథర వివరములకు 6—11—1968 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

dwp. 683(582) 68

చిలకలూరిపేటమునిసిపాలిటీ

వేలం నోటీసు

చిలకలూరిపేట మునిసిపాలిటీకి సంబంధించిన 1, 3, 5 నుండి 10 వరకు, 13 మరియు 14షాపు బిల్డింగులు 1—12—68 నుండి 31—3—71 వరకు అద్దెకు తీసికొని అనుభవించు హక్కు 20—11—68 తేదీ సాయంకాలం 3 గంటలనుండి మునిసిపల్ ఆఫీసువద్ద మునిసిపల్ సెక్రటరీ గారిచే లేక వారిచే అనుమతి పొందబడిన వారిచేగాని బహిరంగ వేలం నేయబడును. ఏ బిల్డింగు యొక్క గత్తి వేలం అయిన ఆ రోజున పూర్తి కానిచో అట్టి పూర్తిగాని వేలంను తదుపరి దినములలో అవి పూర్తి అగువరకు జరుపబడును. సదరు వేలంలో పాల్గొనువారు చెల్లించవలసిన ధరావత్తు, వేలం షరతులు మరియు ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసు పని వేళలు కాలములో ఏ రోజైనను తెలిసికొనగలరు.

(సం.) వి. వి. కృష్ణయ్య, సెక్రటరీ

చిలకలూరిపేట మునిసిపాలిటీ

తేది 6-11-68

15 కోట్ల టన్నుల ఇనుము ఎగుమతి

బైలదిల్లలో తొలిగనికి ప్రారంభోత్సవం చేస్తూ దినేష్ సింగ్ వెల్లడి

కిరండల్, (ఛత్తీస్‌గఢ్ ప్రదేశ్) నవంబర్ 10:

ఆసియాలోకెల్లా పెద్ద ఇనుముగనికి బైలదిల్ల ప్రాజెక్టులో నేటి ఉదయం కేంద్ర వాణిజ్య శాఖామంత్రి శ్రీ దినేష్ సింగ్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ గని త్రవ్వకం, మొదలైన పనులకు రు. 23.5కోట్లరూపాయలుఖర్చుకాగలదనిఅంచనా. ఇదిఒకప్రాజెక్టులో14వగని. ఇది ప్రపంచంలోని పెద్ద ఇనుప గనులలో ఒకటి అని భావిస్తున్నారు. దీనిలో 300 కోట్ల టన్నుల ముడి ఇనుము లభ్యం కాగలదని అంచనా. బైలదిల్ల ప్రాజెక్టులో ఇది మొదటిగని. దీనిని యంత్రాలసహాయంతో త్రవ్వుతారు. ఆసియాలో యంత్రాలతో త్రవ్వే గనులలో ఇదే పెద్దది.

జపాన్‌నుంచి సాంకేతిక సహాయాన్ని, ఎరికరాలను పొంది ఈ ప్రాజెక్టును జాతీయ గనుల అభివృద్ధి సంస్థ అమలు చేస్తోంది.

ఈ ప్రాజెక్టు ప్రథమ దశలోపూర్తి ఉత్పత్తి వచ్చే సంవత్సరంనుంచి జరుగుతుంది. అప్పుడు సాలీనా మూడున్నర కోట్ల టన్నుల ఇనుము ఉత్పత్తి అవుతుంది. దీనివల్ల రు. 25 కోట్లనుంచి రు. 30 కోట్ల వరకు విదేశీ మారక ద్రవ్యం ఆర్జించడానికి అవకాశం ఉంది.

ఈ గనిలో ప్రయోగపరీక్షలు గతఏప్రిల్ 7 వ తేదీన ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఈ గనినుంచి 18 నుంచి 20 లక్షల టన్నుల ఖనిజం లభ్యం కాగలదని అంచనా. దీనిలో అప్పుడే పది లక్షల టన్నులకు పైగా ఖనిజాన్ని జపాన్‌కు ఇదివరకే ఎగుమతి చేశారు.

ఈ సందర్భంగా శ్రీ దినేష్ సింగ్ మాట్లాడుతూ, నాలుగవ ప్రణాళికకాలంలోసాలీనాభారత దేశం నుంచి 3 కోట్ల టన్నుల ముడిఇనుము ఎగుమతి కాగలదని భావిస్తున్నామనిచెప్పారు.

భారతదేశంలో 62—63 లో జపాన్‌కు 52 లక్షల టన్నుల ముడిఇనుమును ఎగుమతి చేయగా, 67—68 లో 113 లక్షల టన్నుల ఖనిజం ఎగుమతి అయిందన్నారు. ప్రపంచం మొత్తంమీద సాలీనా 140 లక్షల టన్నుల ముడి ఖనిజం ఎగుమతి అవుతుంది.

ముడిఇనుము గనుల త్రవ్వకంలోను, భారత జపాన్ దేశాల సంబంధాల చరిత్రలోను బైలదిల్ల ప్రాజెక్టు ఒక మైలురాయి అని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

కేంద్ర మంత్రులు పి. సి. సేథి, శ్రీజగన్నాథరావు, జపాన్ ఉక్కుపరిశ్రమిక ప్రతినిధివర్గంలోని 61 మంది సభ్యులు ఈ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. స్టీల్స్ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. నాగనా జపాన్ ప్రతినిధి వర్గానికి నాయకుడు.

నిర్మాణంలో అత్యధిక భాగాన్ని భారత ఇంజనీర్లే చేశారు. గనిలో కార్యకలాపాలను అధికంగా భారత ఇంజనీర్లు చేస్తున్నారు. నిర్మాణాన్ని, త్రవ్వకాన్ని పరిశీలించేందుకు పరికరాలను, 220 మంది నిపుణులను, ఇంజనీర్లను జపాన్‌కు చెందిన వోబ్‌స్లీల్ కంపెనీ సహాయం చేసింది.

మొత్తం ఖర్చు రు. 23.5 కోట్లలోను రు. 7.5 కోట్లను విదేశీమారక ద్రవ్యానికి వినియోగించారు.

ఈ గనిలో త్రవ్వక ప్రాంతంనుంచి వాగన్‌కు ఎక్కించేవరకు ఖనిజాన్ని మూడున్నర మైళ్లదూరంమేర కన్వేయర్ వద్దతిలో తీసుకువెడతారు. ఇంతదూరం కన్వేయర్ పద్ధతిలో ఖనిజాన్ని తీసుకువెళ్లడం మన దేశంలో మరెక్కడా లేదు. ఖనిజ త్రవ్వక యూనిట్‌కూడా దేశంలో పెద్దదే. ఇది గంటకు 500 టన్నుల ఖనిజాన్ని త్రవ్వుతుంది. స్టీల్‌కార్డ్ బెల్టులను దేశంలో ప్రథమంగా ఈ గనిలో వినియోగిస్తున్నారు.

జాతీయ గనుల అభివృద్ధి సంస్థ రెండవ గని త్రవ్వకం పనిని ఇదివరకే ప్రారంభించింది. ఇది బదర నెంబరుగాని ఇది మొదటి గని కన్నా చాలా పెద్దది. దీనిలో సాలీనా అరవై లక్షల టన్నుల ఖనిజం లభిస్తుంది.

మూడవగని 4 వ నెంబరుని సర్వే చేస్తున్నారు.

బైలదిల్ల ప్రాజెక్టు జనరల్ మేనేజరు శ్రీ కె. ఎల్. సైగల్ మాట్లాడుతూ, 1972 నాటికి ఇక్కడనుంచి సాలీనా ఒకకోటి టన్నుల ఇనుము ఖనిజం వంతున 15 ఏళ్లపాటు సరఫరా చేయగలదని చెప్పారు. దీనివల్ల రు. 100 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది.

ఇక్కడనుంచి జపాన్‌కు ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి 300 మైళ్లలోని విశాఖపట్టణం రేవుకు 1967 లో రు. 15 కోట్లఖర్చులో దండకారణ్య — బలంగిర్ — కింబురుకై లేన్ మార్గం పూర్తిచేశారు.

కిరండల్‌లో ప్రాజెక్టు సిబ్బందినివసించేందుకు పట్టణం తయారయింది. ఇక్కడ జనాభా 3600. ఇక్కడ 475 క్వార్టర్లు ఉన్నాయి.

బైలదిల్ల గనులను మొదటిసారిగా 75 సంవత్సరాల క్రితం భారత భూగర్భ శాస్త్రవేత్త శ్రీ జి. ఎస్. బోస్ కనిపెట్టారు. కాని 1957లో జపాన్ నిపుణుడు శ్రీ ఆసాదా ఈ గనులను గురించి చెప్పిన తర్వాతనే ఈ గనుల పరిశీలన జరిగింది.

ఇక్కడ 14 గనులలోను 65 నుంచి 70 శాతంవరకు ఇనుము ఉంది. ఇది ప్రపంచంలో మేలిరకం ఇనుము.

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల సందేశాలు

బైలదిల్ల ప్రాజెక్టులో తొలి గని ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అభినందనలు తెలియజేస్తూ సందేశాలు పంపారు.

ఈ త్రవ్వకంవల్ల మధ్యప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతం అభివృద్ధిలో అత్యంత ప్రధాన సోపానం కాగలదో ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు అత్యంత జాతీయ ప్రధాన ప్రాజెక్టనీ, దీనివల్ల ఆర్థికాభివృద్ధియే కాక, భారత ఎగుమతులు కూడా అభివృద్ధి చెందగలవనీ ప్రధాని తెలిపారు.

మన వనరులను అన్నిటినీ వినియోగించుకోగలిగితే దేశంలో దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని నిర్మూలించగలమని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

టాటా స్టీల్ సంస్థ అధ్యక్షుడు శ్రీతోషిమా సందేశం పంపుతూ, ప్రపంచంలోని గనులలో పెద్దవాటిల్లో బైదిల్ల ఒకటి అన్నారు.

—:o:—

బావిలో పడి 5 గురి దుర్మరణం

బెంగుళూరుపద్ద దుర్ఘటన

బంగుళూరు, నవంబరు 10: ఇక్కడకు 10 మైళ్ల దూరంలోని ఒక ప్రాంతంలో ఒక బావిలో పడివున్న ఐదుగురి మృత దేహాలను పోలీసులు విప్పు వెలికి తీశారు.

మృతులైనవారు హొన్నమ్మఅనే ఒక స్త్రీ మరి నలుగురు పిల్లలు అని గుర్తించబడింది. హొన్నమ్మ ఒక రైతుభార్య అని, ఆమె ఎయన్సు 35 సంవత్సరాలని తెలుస్తున్నది. సోదరికం భరింకలేక హొన్నమ్మ తన పిల్లలను బావిలోకి తోసి తాను కూడా పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నారు.

ఉస్మానియాలో ప్రజా సంబంధాల కోర్సు

హైదరాబాద్, నవంబరు 10: జర్నలిజం కాలేజ్ ప్రథమంగా మన దేశంలో డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టిన ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఈ ఏడాది నవంబరు 11 వ తేదీనుంచి తమ జర్నలిజం విద్యార్థులకు ప్రజా సంబంధాల సబ్జక్టును అధిక పాఠ్యాంశంగా ప్రకటించారు.

ప్రజా సంబంధాల కోర్సులో, థియరీ, ఆపరేటింగ్ పద్ధతులు, లాబియింగు, మొదలైన అంశాలు వుంటాయి.

—:o:—

హాంకాంగ్‌లో సైనిక ప్రదర్శన సందర్భంగా 120 మందికి గాయాలు

హాంకాంగ్, నవంబరు 10: నిన్న రాత్రి ఇక్కడ బ్రిటిష్ సైనికవిమాన ప్రదర్శన సందర్భంలో ఒక కట్టడం కూలి సుమారు 120 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 15 మంది తీవ్రంగా గాయపడినట్లు సైనిక ప్రతినిధి చెప్పారు.

ఎంతమంది మరణించినదీ ఇంకా వార్తలు రాలేదు. క్వాలూన్‌లోని ఎలిజిబెత్ రాణి ఆసుపత్రిలో 60 మందిని చేర్చారని ఇంకా చాలా మందిని ఆసుపత్రికి తీసుకొనివెడుతున్నారని ప్రభుత్వ సమాచార కార్యాలయం తెలిపింది.

—:o:—

తమిళనాడులో జనతా హిందీ విద్యాలయం

మద్రాసు, నవంబరు 10: తమిళనాడులో హిందీ భాష అధ్యయనం చేయగోరే వారి కోసం దక్షిణ భారత హిందీ ప్రచారసభ వారు ఒక కొత్త పథకాన్ని రూపొందించారు. కేంద్ర విద్యాశాఖ వారి ఆమోదం కోసం నిరీక్షిస్తున్నారు.

త్రిభాషా పథకానికి డి. ఎం. కె. స్వస్తి చెప్పడం వల్ల తమిళనాడులో హిందీ బోధ రద్దయింది. జనతాహిందీ విద్యాలయాన్ని ఏర్పాటు చేయనంకల్పించారు. జనతా హిందీ విద్యాలయం వేరే పాఠశాలలు హిందీ బోధించడానికి నెలకొల్పదని సభ కార్యదర్శి పేర్కొన్నారు.

శ్రీశైలంలో ఓషధీ ప్రస్థానం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మండలి సభలో ప్రముఖుల సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: శ్రీశైల మహాక్షేత్రములో ఓషధి ప్రస్థానమును ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఆయుర్వేద ఆవుషధముల పరిశోధనకు దోహదము చేయాలని పలువురు వక్తలు నిన్న రాత్రి రాజధాని నగరములో జరిగిన సభలో ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ వేదాల తిరుమల వేంకట రామానుజస్వామి మృతికి సంతాపం తెలపడానికి,ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఆధ్వర్యాన లింగంపల్లి ఆయుర్వేద కళామందిరంలో జరిగిన ఈ సభకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

రామానుజ స్వామి కవి, పండితుడు, సన్యాసి, దయాళువు, శతావధాని, పత్రికా రచయిత, ఆయుర్వేద ఉద్యమ ఉద్ధారకుడు అనీ, అమర్త్యులు శ్రీశైలంను గురించే కంచరిస్తూ శ్రీశైలమందే తనువు చాలించిన మహాయోగుడనీ, శ్రీ అనుముల రామనాథ శాస్త్రి అన్నారు. శ్రీశైలమందలి మట్టి, నీరు, గాలి దుంపలు, ఓషధులు, మహితత్వమును గలిగి అమృతత్వమును అభింపజేసేవని రస రత్నాకర గ్రంథకర్త చెప్పినది అక్షరాలా యదార్థమని శ్రీ స్వామి పమ్మినారని, శ్రీశైలంలో ఓషధి ప్రస్థానాన్ని స్థాపించాలని ఆయన చెప్పారు.

రామానుజ స్వామి ఆయుర్వేదములో ఉద్దండపండితుడు, పరిశోధకుడు,సన్యాసిమాత్రమనే, ఆయుర్వేదాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడంవల్ల ప్రభుత్వం ఆయనకు తగు స్మారక చిహ్నాన్ని నెలకొల్పవలసి అవుతుందని శ్రీ ప్రద్యుమ్నాచారి అన్నారు.

శ్రీమతి యశోదారెడ్డి మాట్లాడుతూ, "శ్రీ స్వామి ఆయుర్వేదమును ఒక కళగా తీర్చి దిద్దిన విజ్ఞానమని అనీ, శ్రీశైలంలో 'కుదంతి' మున్నగు ఓషధుల గూర్చి పరిశోధన సాగించారని, ఆ పరిశోధన కొనసాగించాలనీ, ఆయుర్వేద కళాశాలలో వారి స్మృతి చిహ్నంగా, ఉత్తముడుగా ఉత్తీర్ణుడైన విద్యార్థికి బంగారు పతకాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూచించారు.

రాజా సన్నాలలీపిట్టి మాట్లాడుతూ, శ్రీశైల క్షేత్ర ఉద్ధరణ సంఘం సభ్యులుగా శ్రీ రామానుజస్వామి చేసిన సేవను, ఆయుర్వేదానికి చేసిన సేవను ప్రస్తుతించారు.

శ్రీ ఖుదిగొండ సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ సుబర్తి సూర్యప్రకాశం, శ్రీ పి. ఎం. గోపాలరావు, శ్రీ ఏలేశ్వరపు రామచంద్రమూర్తి, శ్రీ రాఘవన్ ప్రభృతులు శ్రీ రామానుజ స్వామి కారుణ్య దృష్టిని, రోగులయెడ వారు ప్రదర్శించిన సానుభూతి నిష్ఠున్నైన వారి పాండిత్యమును గూర్చి, ఎంతో ప్రశంసించారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ, హిందూ ఇతరులున్ను ఆయుర్వేద కళాశాలలను శ్రీ రామానుజస్వామి ప్రేరణవలనే ప్రభుత్వం తీసుకున్నదని, ఆయుర్వేదానికి వేరే శాఖాధిపతిని ఏర్పాటు చేయడం, శుద్ధ ఆయుర్వేద తరగతులనే ప్రోత్సహించడం వారి ముఖ్యోద్దేశమని అన్నారు.

శుద్ధ ఆయుర్వేద శాస్త్రమును బోధించడానికి ప్రభుత్వం తీర్మానించిందని ఆయన అన్నారు. రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో ఆయుర్వేదానికి వేరే ఆసుపత్రులు పెట్టాలని వారు చెబుతూ వచ్చారని, సూత్రప్రాయముగా ప్రభుత్వం ఆమోదించిందని, పాత్ర ప్రణాళికలో చేర్చే సమయంలో వారి మృతి ఆయుర్వేదానికి తీరని లోటు అని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, శ్రీ రామానుజస్వామి సంకర విద్యని నిరాకరించారని శుద్ధ ఆయుర్వేదానికై జీవితం అంకితం చేశారని, శ్రీశైలంలో ఓషధి ప్రస్థానాన్ని స్థాపించడమే వారి మృతికి చక్కని చిహ్నమని అన్నారు. వారి ధైర్యాన్ని, పాండిత్యమును, అనుభవమును, రోగ నిదానశక్తి అసమానమైనవని ఆయన చెప్పారు.

శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ శ్రీశైలమునకు వారు చేసిన సేవ ప్రశంసనీయమని అన్నారు. వారు కృషి చేసిన ఆదర్శములను సాధనకు ఆయుర్వేద ఉద్యమ అభిమానులు నడుము కట్టాలని ఆయన కోరారు.

శ్రీ వి. టి. వి. రంగాచారి అభినందనలు తెలిపారు.

శ్రీ రామానుజస్వామి ఆత్మశాంతికి వారు రెండు నిమిషాలు మౌనంగా ప్రార్థన చేశారు.

—:o:—

కార్మిక శాసనాల ప్రాముఖ్యం ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: పరిశ్రమలు పరిణామం పొందాలంటే అందులో తగిన వాతావరణం ఏర్పడాలని, భద్రత బాగా ఉన్నట్లయితే కర్మాగారాలలో సమస్యలు కూడా బాగా ఉంటుందని ఉత్పత్తి ప్రగతికి భద్రత కూడా బాగా ఉండేట్టు చూడాలని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. రాజు సెప్టెంబరు పరిశ్రమలు పరిణామం గురించి మాట్లాడుతూ చెప్పారు. శ్రీ రాజు హైదరాబాద్ (ఉత్తరం) రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ షా సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ బి. వి. ఎస్. రాజు పరిచయం చేస్తూ...

ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. రాజు మాట్లాడుతూ, భారత దేశంలో కార్మిక శాసనాలు, భద్రతను గురించి మొదట పిల్లలను ఆడవాళ్ళను, తరువాత పురుషులను కూడా పొద్దుమీరి పని చేయించకుండా సంఘ క్షేమ నిమిత్తం శాసనాలు ఉద్దేశింపబడినవని ఆయన అన్నారు. మొదట వస్త్రాల, గోనె సంచుల పరిశ్రమలు దేశంలో ఉండినవని బ్రిటిష్ ఇండియాలో 1930 నాటికి ఏడు వేల కర్మాగారాలు పని చేస్తూ వుండేవని అన్నారు.

స్వతంత్రం వచ్చాక అనేక పరిశ్రమలు క్రమముగతంగా వృద్ధి పొందినవని అన్నారు. ఈ ఫ్యాక్టరీల శాఖ మొదట్లో సంఘ వ్యతిరేక చర్యలు జరుపకుండా చూస్తు ఉండినప్పటికి కర్మాగారాలు శాంతి యుతంగా సాంఘిక అవసరాలకు లోబడి గాలి వెలుతురు, నీరు,ఇతర సౌకర్యాలు ఉండేట్టు పరివేక్షణలో సలహాలు సూచిస్తున్నవి అని అన్నారు.

కర్మాగారాలకు సంబంధించి ఎప్పటి ప్రమాదం జాబితా చూసే 80 శాతం కర్మాగారం పెరుగుల తీ ప్రమాదాలు జరుగుతున్నాయని తేలుస్తుందన్నారు.

కర్మాగారం నిర్మించబడే ముందు కర్మాగార పర్యవేక్షక శాఖ సలహా పొందినట్లయితే కార్మికుల యజమానుల సంక్షేమంలో ఉత్పత్తి జరుగగలదన్నారు. పరిశ్రమలు పెరగడానికి యీ శాఖ సలహా పొందడం చాలా అవసరం అని అన్నారు. కార్మికులలో ఎనిమిదవ వంతు పిల్లల కోసం క్రిందట ఉండిన పని చేయించినట్లయితే ప్రమాదాలకు దారి తీయడం హెచ్చరించారు. అందువల్ల పారిశ్రామిక వేత్తలు కార్మిక శాసనాలకు లోబడి కర్మాగార పర్యవేక్షణ శాఖ సలహాలో ప్రవర్తించి అంతతో జరుగుతున్న ప్రమాదాలు నివారించి పరిశ్రమల ఏకాపానికి తోడ్పడాలని అన్నారు.

రంజీ ట్రాఫీ క్రికెట్

కేరళపై ఆంధ్ర జట్టు ఆధిక్యత

ప్రత్యర్థి జట్టు తొలి యిన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌట్ : పోటీ డ్రా

విజయవాడ, నవంబరు 10:

స్థానిక లయోలా కళాశాల మైదానంలో ఆంధ్ర కేరళ జట్ల మధ్య నేటి సాయంకాలంతో 'డ్రా'గా ముగిసిన రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో తొలి యిన్నింగ్స్‌లో 202 పరుగులు చేసిన ఆంధ్ర జట్టు ఆధిక్యతను నిలుపుకున్నది. కేరళ తొలి యిన్నింగ్స్ 167 పరుగులకే ముగిసింది.

ఆంధ్ర మలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 91 పరుగులు డిక్లేర్ చేసింది. చివరి 30 నిముషాలు సరదాగా ఆడి కేరళ జట్టు వికెట్ నష్టం లేకుండా 45 పరుగులు చేసింది కేరళ తొలి ఇన్నింగ్స్ లంచ్ తర్వాత 50 నిముషాలలో కేరళ జట్టు పెవిలియన్ చేరుకున్నది. ఆంధ్ర మలి ఇన్నింగ్స్ చాలా ఉత్సాహంగా ప్రారంభించినట్లే కనపడ్డా ఆట ప్రారంభించిన రామప్రసాద్ శ్రీధర్‌లలో, శ్రీధర్ మొదటనుంచి నిలదొక్కుకోలేకపోవడం స్పష్టంగా కనపడ్

ఆంధ్రకు ఫాదర్ ఫెర్రర్ వుకాం

న్యూఢిల్లీ, నవంబరు 10: భాషలవేరులో కాయున్నకాలాన్ని ప్రజల ఉద్ధరణకుగాను ముఖ్యంగా కర్షకుల లభ్యదయానికిగాను విని యోగించగలమని స్పెయిన్ దేశస్థుడయిన మిషనరీ, ఫాదర్ ఫెర్రర్ నిన్నిక్కడ ప్రకటించారు.

యు. ఎస్. ఐ. విశేషరీలో ఇదివర్తమైన ఇంటర్వ్యూలో ఫాదర్ ఫెర్రర్ మాట్లాడుతూ, "ప్రజలకు నిజంగా మేలుచేకూర్చేది ఏదో ఒకటి నేను చేయాలి" అన్నారు.

గుంటూరు బిషప్‌ఆస్థానంపై తాను గుంటూరు జిల్లాలోనున్నామనివెల్లడిస్తూ, నవేశాలలో వుండగా వివిధ రాష్ట్రాలలో మిత్రులను చివరి తమతోవుండవలసిందిగా ఆహ్వానాలు అందాయనీ, అయితే గుంటూరు బిషప్ తమను రావలసిందిగా ప్రత్యేకంగా అభిలషించారని ఆయన చెప్పారు.

"నేనుచెడ్డవానిని కాదని ఆయన అనుకొంటున్నాడు. నాపనిన కొంత ప్రయోజనం కలుగుతుందని భావిస్తున్నాడు"అని ఫాదర్‌ఫెర్రర్ తెలియ జేశారు.

ఢిల్లీలో కొందరు మిత్రులను కల్సుకోవటానికి యిక్కడకు వచ్చానని, ప్రభుత్వ అధికారులను ఇప్పుడు కలుసుకునే ఉద్దేశ్యంగాని, తొందరగానీ లేదనీ, ఆంధ్రలో స్థిరపడాలని ముందర కోరుతున్నామనీ ఆయన అన్నారు.

తమ "నూతన భవిష్యత్తు"లో ఇబ్బందులు వుంటాయనీ, తెలుగు నేర్చుకోవాలనీ, తమిళం కూడా ఇదివరకు భారత్‌లో వుండగా నేర్చుకొన్నది కాక యింకా నేర్చుకోవాలని వుందని అన్నారు.

భారత దేశానికి తిరిగి రావటం ఇకముందు తమ భవిష్యత్తుకు తొలిమెట్లని ఆయన పేర్కొన్నారు.

భారత్ తిరిగిరావటానికి నా ఆనందం ఇంతఅని చెప్పలేనని ఆయన అన్నారు. ఈ మాట ఎంతో చిత్తశుద్ధితో అంటున్నట్లు కూడా ఆయన చెప్పారు.

స్పెయిన్‌లో తమకు రెండు సార్లు కాలేయానికి ఆపెండిసైటిస్‌కు ఆపరేషనులు జరిగాయని కనీసం నెల రోజులయినా విశ్రాంతి తీసుకోమని వైద్యులు నలహా యిచ్చినా పాటించకుండా పేనేంతో ప్రేమించే దేశం భారత్‌లోనే విశ్రాంతి తీసుకుంటామని వారితో చెప్పి వచ్చానని ఫాదర్ ఫెర్రర్ వివరించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం చర్యను ప్రస్తావించి "అది అంతా అపార్థం చేసుకోవటం వలన జరిగింది. వారికి బహుశా, తప్పుడు సమాచారం అందజేయబడి వుండవచ్చు" అని పేర్కొన్నారు. అయితే ఇందుకు తమకు కోపం రాలేదన్నారు.

"వారు ఏమి చేసినా సదుద్దేశ్యంతోనే చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వంలో నేను ఎప్పుడు వ్యవహరించినా వారు నాపట్ల ఎంతో దయ కనబరచారు."

ప్రజాసేవాలక్ష్యంతో "మనసంగా వుండి పని చేయటం"లో నిమగ్నం కావాలని ఆతురతతో వున్నామనీ, అందుకని తమ గతాన్ని గురించి బహిరంగంగా చర్చలకు రావియకుండా చూడాలని కోరుతున్నామనీ అన్నారు.

"ప్రయోజనకరమైన పని చేయగలిగేందుకు నీలుగా ప్రశాంతంగా పని చేద్దామని అభిలషిస్తున్నాను."

భారత్‌లో నీరు పారుదల అభివృద్ధికి ఎంతో అవకాశం వుంది. నీటి పారుదల వ్యవసాయానికి ఆవశ్యకం అని పేర్కొంటూ తమకు నదులపై చిన్న డాములు కట్టటంలో అనుభవం కలదనీ, భారతదేశంలో ఎన్నో చిన్న నదులు వున్నాయనీ, వ్యవసాయోత్పత్తి పెంపుదలకు నదులకు ఆనకట్టలు నిర్మించవచ్చనీ, తద్వారా పేదరికంలో వున్న గ్రామాలకు సంపద సౌభాగ్యాలు చేకూర్చవచ్చనీ ఆయన అన్నారు.

ఒక నది వున్న ప్రాంతంలో కొన్ని అడుగుల వెడల్పు మాత్రమే వుండే సిమెంటు—కాంక్రీట్ డాములు ఒక పద్ధతి ప్రకారం నిర్మించవచ్చునన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రకారంగా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని భావిస్తున్నామనీ, ప్రభుత్వం వారి బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులకుతోడుగా ఈ కృషి దోహదం చేయగలగనీ ఆయన అన్నారు.

బెనారస్ విశ్వ విద్యాలయ చట్టం

ఢిల్లీలో కేంద్రవిద్యామంత్రి చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 10: కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ బెనారస్‌హిందూ విశ్వవిద్యాలయం చట్టంలోని నిబంధనల సరించి నిన్న ఇక్కడ తనశాఖ కార్యదర్శి శ్రీ టి. కె. చాందిరామణితో సహా పలువురు అధికారులతో సమావేశాలు జరిపి చర్చించారు.

విశ్వవిద్యాలయం వ్యవహారాలలో భారత రాష్ట్రపతి మాట చెల్లేటట్లు చేయడం కోసం చట్టానికి సవరణ తీసుకొని రాదలచారో లేదో తెలియ లేదు.

గత కొద్ది రోజులుగా విద్యార్థుల ప్రదర్శనలకు గురిఅయిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రాంతంలో పరిస్థితి నిన్న ప్రశాంతంగా వున్నట్లు తెలిసింది.

—:o:—

యునెస్కో కార్యనిర్వాహక మండలికి డా॥ కృపాల్ ఎన్నిక

పారిస్, నవంబరు 10: నేడిక్కడ జరిగిన సమితి విద్యా వైజ్ఞానిక సంస్థ (యునెస్కో) సాధారణ మహాసభలో భారతదేశం రెండు సందర్భాలలో ప్రాధాన్యం పొందింది.

సంస్థ కార్యనిర్వాహక మండలికి భారత ప్రతినిధివర్గం నాయకుడు డాక్టర్ ప్రేమ కృపాల్‌తిరిగి ఎన్నిక అయినారు.

కేంద్ర సమాచార శాఖ ఉపమంత్రిశ్రీమతి నందినీశతపతి యునెస్కో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ మాల్కోమ్ ఆదిశేష్యయ్యకు మహాత్మాగాంధిపై 5 గ్రంథాలను బహూకరించారు.

యునెస్కో కార్యనిర్వాహక మండలికి ఎన్నిక అయిన డాక్టర్ కృపాల్‌కు వచ్చినన్ని వోట్లు మరే యితర ఆసియా దేశ ప్రతినిధికిరాలేదు.

బిల్ అప్స్ దారుణ హత్య

అమెరికా పౌర హక్కుల ఉద్యమం నాయకుడు

చికాగో, నవంబరు 10: పౌర హక్కుల ఉద్యమం నాయకుడు, డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ మాజీ సహచరుడు అయిన రెవరెండ్‌చార్లెస్ బిల్‌అప్స్‌ను ఈ వారారంభంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి దారుణంగా కాల్చి చంపినట్లు పోలీసులు మొన్న రాత్రి వెల్లడించారు.

41 సంవత్సరాల వయస్సుగల బిల్‌అప్స్ మృతదేహం దక్షిణ చికాగోలో ఒక కారు ముందు సీటులో కన్పించినదని, ఆయన ఛాతీ మీద మూడు బుల్లెట్ గాయాలు వున్నాయని పోలీసులు చెప్పారు.

—:o:—

నిర్మాణాత్మకమైన మార్గదర్శకత్వం

రచయితలు, కవుల కృషిపై ప్రధాని ఆశాభావం

బొంబాయి, నవంబర్ 10: రచయితలు కవులు ప్రపంచానికి సంపదనందించేవారని వారు నిర్మాణాత్మకమైన మార్గంలో జాతినిముందుకు నడిపించగలరని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు. తుపాకీ కంటే కలము శక్తి వంతమైనదని ఆమె అన్నారు.

ప్రఖ్యాతహిందీ ఉర్దూరచయితకిషన్‌చందర్ 55వ జయంతి సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన "జషన్ ఇకిషన్ చందర్" సాహిత్య ఉత్సవానికి శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తూ రచయితలు, కవులు ప్రజలను ఉద్వేగపరచగలరని, అదే విధంగా ప్రజలను నిరాశావాదులుగా చేసే స్తోమతుకూడా వారికి వున్నదని అన్నారు.

మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రఫీఅహ్మద్ జకారియా అధ్యక్షత వహించిన ఈ సభకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ రచయితలు, కవులు హాజరైనారు.

ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జాతీయ సమైక్య సాధనమందలి అవసరమేమిటనికొందరు ప్రశ్నించారని అన్నారు. పాత, కొత్త సమాజాల మధ్య, పాత, కొత్త భావాల మధ్య ప్రపంచ మంతటాకూడా సంఘర్షణ సాగుతోందని ఈ సందర్భంలో ఆమె పేర్కొన్నారు.

దేశంలో కొత్త రకం కులతత్వం

బొంబాయి సభలో ప్రధాని హెచ్చరిక

బొంబాయి, నవంబర్ 19: నిర్దిష్టమైన ఏనిని, కొందరు వ్యక్తులు మాత్రమే చేయగలరనే గట్టి మూఢ విశ్వాసాన్ని బద్దలు చేయడంలో ప్రజల సహకారం అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న విజ్ఞప్తి చేశారు. ఈ మూఢ విశ్వాసం కొత్తరకం కులతత్వానికి దారితీయిందని ఆమె హెచ్చరించారు.

బాబాపరిశోధన సంస్థ ఆవరణలో నిర్మించిన బ్రహ్మాండమైన ఆడిటోరియాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ప్రఖ్యాత భారతీయశాస్త్రవేత్త స్వర్గీయ డాక్టర్ హొమీ భాభా స్మృతికి అంకితం చేశారు.

ఈ సందర్భంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ సైన్సు, మానవతా శాస్త్రాలు కళలు, సాంస్కృతిక రంగాలలో డాక్టర్ భాభా సాధించిన విజయాలకు జోహార్లర్పించారు..

భారత భవిష్యత్తు పట్ల దూరదృష్టి, విశ్వాసం కలిగి వుండడంవల్లనే భాభా మిగిలిన వారికంటే ఉన్నతుడు కాగలిగారని ఆమె అన్నారు.

ఆలోచనా దోరణులు, పని పద్ధతుల మార్పిడి గురించి ప్రస్తావిస్తూ, యువ శాస్త్రవేత్తలకు అవకాశం ఇవ్వాలని నూర్పుకావాలని అప్పుడప్పుడు అందరూ అంగీకరిస్తారని, అయితే ప్రత్యేకమైన సమస్య ఉత్పన్నమైనప్పుడు దానికి అభ్యంతరం చెబుతూ నూటొక్క కారణాలు వల్లిస్తారని అన్నారు. మూడనమ్మకాల అడ్డుగోడను చేదించుకొని పోగలశక్తి మనకు వున్నదని తాను విశ్వసిస్తున్నానని అలా జరిగే వరకు భారత దేశంలో సైన్సు అనేది కొందరి సొత్తే అవుతుందని ఆమె చెప్పారు.

ఫలానా పనిని ఫలానా వ్యక్తులు మాత్రమే చేయగలరనే మూడ నమ్మకాన్ని తొలగించుకోడానికి కష్టపడి, కసిమీలసి పని చేయాలని దేశ ప్రజలకు ఆమె ఉద్బోధించారు.

ఇలాంటి మూడ నమ్మకాలమూలంగా దేశాన్ని దుర్బలం కావించే కొత్త రకం కులతత్వం అవతరిస్తోందని, దీనిని భగ్నం చేయాలని ఆమె చెప్పారు.

భారత ప్రజలు ఈ నాడు పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వీటిలో ఎక్కువగా చాలా కాలం నుంచి వస్తున్న బీదరికం, ఆర్థికంగా వెనుకబడినతనం అని, వీటికి తోడు అభివృద్ధి, పరిణామాలమూలంగా కొన్ని వచ్చి పడ్డాయని, అన్నింటికంటే ముఖ్యమైన సమస్య పరిస్థితి చేజేరంగా మార్పువెందడమని ఆమె వివరించారు.

సంప్రదాయ సిద్ధమైనవి, మూడ విశ్వాసాలతో కూడినవి కొన్ని సమస్యలు వున్నాయని అన్నారు.

కేంద్రంపై అవిశ్వాసతీర్మానం

ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 10: సెప్టెంబరు 19 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె విషయంలో కేంద్రం వ్యవహరించిన వైఖరికి, ఇప్పుడు కేంద్రంపాలన కింద వున్న ఉత్తరప్రదేశ్‌లో శాంతి భద్రతలు పరిస్థితి దిగజారి నందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభిశంసించాలని, పార్లమెంటులో స్వతంత్రపార్టీ మినహా యితర ప్రతిపక్షాలన్నీ నిన్న నిర్ణయం గైకొన్నవి.

ఈ నిర్ణయం కమ్యూనిస్టు పార్టీ (మితవాద) మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. జన సంఘ్, రిపబ్లికన్ పార్టీలు సోషలిస్టు పార్టీల సమావేశంలో తీసుకొనబడిందని ఎస్. ఎస్. పి. చెయిర్మెన్ శ్రీ ఎస్. ఎమ్. జోషి తెలియ జేశారు. సమావేశానికి, శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ పి. రామమూర్తి, శ్రీ ఎస్. ఎమ్. జోషి, శ్రీ ఎస్. కుండు, శ్రీ ఎ. బి. వాజపేయి, శ్రీ త్రిదీప్ కుమార్ చౌదరి హాజరైనారు.

అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టుటకు అనుమతించబడే పక్షంలో దాన్ని తయారు చేయటానికి వివరాలను రూపొందించటానికి యీ పార్టీలన్నీ కలసి పని చేయగలవని తెలుస్తోంది.

ఇద్దరు అమెరికా మంత్రుల రాజీనామా

వాషింగ్టన్, నవంబరు10: అమెరికా అర్థిక వ్యవహారాలశాఖ మంత్రి హెన్రీ హెచ్. ఫౌలర్ సమర్పించిన రాజీనామాను అధ్యక్షుడు జాన్సన్ నిన్న ఆమోదించారు. ఈ రాజీనామా డిసెంబరు 20వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

విదేశాంగశాఖఉపమంత్రి నికోలస్ కాట్జెన్‌బక్ రాజీనామాను కూడా జాన్సన్ ఆమోదించారు.

జాన్సన్ మంత్రివర్గంలోని పెక్కుమంది మంత్రులు, ఉన్నతాధికారులు ఇదేవిధంగా మిగతా పదవులలో రాజీనామాలు సమర్పించగలరని తెలుస్తున్నది.

—:o:—

న్యూఢిల్లీ, నవంబర్ 10: వస్తువుధరలు అన్ని మండలాలలోను రేపటినుంచి తగ్గుతాయి. దక్షిణ మండలంలో కిలో కు 25 పైసలు తగ్గుతుంది. స్థానిక పన్నులు మినహాయించి కిలో ధర రేపటినుంచి రు. 4.76 గా వుంటుంది.

ప్రధాని పాట

బొంబాయి, నవంబరు 10 ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్నకర్కడొక కవి సమ్మేళనంలో పాల్గొని హిందీ సినిమా పాటలోని రెండు చరణాలను ఆలాపించినప్పుడు సభికులకు ఆనందమూ, ఆశ్చర్యమూ కలిగాయి. కిషన్‌చందర్ జయంతి సభలు పంటి వాటిలో తన వంటి రాజకీయవేత్తలకు స్థానంలేదని చెబుతూ తాను చిన్నప్పుడు చూసిన ఒక హిందీ సినిమా పాటలోని పాటను పాడారు. ఆ పాట అర్థం మిది : "ముళ్ళమీద జీవితం గడిపే వారికి పూలతో ఏం పని ?"

72 గంటలపాటు నిరాహారదీక్ష

నవంబర్ 28 న జరపాలని కేంద్ర ఉద్యోగుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్10: అవసరాల ప్రాతిపదికగా కనీసవేతనం కోర్కెలు యీవిధంగా దేశం దృష్టికి తీసుకొని రావడం కోసం దాదాపు 50 వేల మంది ట్రేడ్‌యూనియన్, కేంద్రప్రభుత్వోద్యోగులు నవంబర్ 28 నుంచి 72 గంటలపాటు నిరాహారదీక్ష జరుపుతారు.

అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనం కోర్కెకు మద్దతుగా అంచెల వారీ కార్యక్రమములో భాగంగా ఈ నిరాహార దీక్ష జరపాలని మొన్న ఇక్కడ జరిగిన జాతీయ నదస్సులో నిర్ణయం తీసుకున్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఏ. డాంగే ఈ విషయాన్ని నిన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలియ జేస్తూ, కేంద్రంప్రభుత్వోద్యోగుల కోర్కెలకు మద్దతుగా నవంబర్ 11వ తేదీన అఖిలభారత సంఘీభావ దినంగా పరిగణించడం జరుగుతుందన్నారు.

ట్రేడ్‌యూనియన్ పాక్కులకు మద్దతుగా నవంబర్ 21వ తేదీన జాతీయదినం జరుగుతుందని ఆ నాడు వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు, సమావేశాలు జరుగుతాయని బ్యాంకింగ్ చట్టం సవరణ బిల్లుకు నిరసనగా ఆ నాడు అఖిలభారత బ్యాంకింగ్ ఉద్యోగుల సంఘం దేశ వ్యాప్తంగా లాంచన ప్రాయంగా సమ్మెచేస్తారని ఆయన తెలిపారు.

అభివృద్ధి నిరోధక చర్యలను ఉపసంహరించుకునేటట్లు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడంకోసం మొత్తంక్రామికవర్గాన్ని సేకరించేందుకు సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించడం కోసం డిసెంబర్ ప్రథమార్థంలో వివిధ కార్మిక సంఘాల జాతీయ సమాఖ్యల ప్రతినిధుల జాతీయ సమావేశం జరపాలని కూడ మొన్నటి సదస్సు తీర్మానించింది. ఈ సమావేశం అనంతరం పార్లమెంటు ముందు పెద్ద ప్రదర్శన జరుగుతుంది.

సమావేశం కోసం సన్నాహాలు చేయడానికి శ్రీయుతులు దేవర్‌సేన్, జార్జి ఫెర్నాండెజ, సతీష్‌లాంబా, జె.పి. చవుబే, ఒ. పి. గుప్తా, ఎ. శ్రీరాములు, బి. ఎస్. రాజహంసలతో ఒక ఉప సంఘాన్ని నియమించారు.

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ సమావేశం

హైదరాబాద్, నవంబరు 10 పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నవంబరు 17వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఏలూరులోని జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని, కార్యవర్గాన్ని, ఎన్నుకునేందుకు సమావేశమవుతుందని జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ టి. రంగారెడ్డి ప్రకటించారు.

ఉపాధ్యక్షునికి హెచ్చు బాధ్యతలు

అమెరికా కొత్త అధ్యక్షుడు నిక్సన్ ప్రకటన

పుంటా హయాంలో ఉపాధ్యక్షుని బాధ్యతలను ఇతోధికంగా పెంచదలచినట్లు అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ రిచర్డ్ నిక్సన్ నిన్న ఇక్కడ ఎత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఉపాధ్యక్ష పదవికి ఎన్నికయిన శ్రీ స్పిరో ఆగ్న్యూకు ఆంతరంగిక వ్యవహారాలలో ప్రధానమైన బాధ్యతలను అప్పగించదలిచానని, అంతర్జాతీయ వ్యవహారాలలో కూడా కొన్ని బాధ్యతలను ఆయనకు పరం చేయగలనని శ్రీ నిక్సన్ తెలిపారు.

శ్రీ ఆగ్న్యూ కొత్త పథకాలను వచ్చే నెలలో ప్రకటిస్తామని, తనకు అవకాశాలేని సందర్భాలలో మంత్రివర్గ సమావేశాలకు, జాతీయ భద్రతా మండలి సమావేశాలకు ఆగ్న్యూ అధ్యక్షత వహిస్తారని శ్రీ నిక్సన్ చెప్పారు.

శ్రీ నిక్సన్ నిర్ణయం పట్ల శ్రీ ఆగ్న్యూ హర్షం తెలియచ్చారు.

వియత్నాం సమస్యపై జాన్సన్‌తో చర్చలు

వియత్నాం యుద్ధం సమస్యపై తీవ్రంగా ఆలోచించే ముందు శ్రీ నిక్సన్ అధ్యక్షుడు జాన్సన్‌తో సంప్రతించదలచారని శ్రీ నిక్సన్ సలహాదారు లొకరు తెలిపారు.

శ్రీ జాన్సన్, శ్రీ నిక్సన్‌ల సమావేశం త్వరలోనే జరుగగలదన్నారు. వియత్నాం సమస్య తర్వాత మంత్రివర్గం ఏర్పాటు, బడ్జెట్ విధానం తయారీలకు శ్రీ నిక్సన్ ప్రాధాన్యం యిస్తారు.

సాన్‌జువాన్, పూర్టోరికో,నవంబరు 10: అంతర్‌పండలం వేసర్‌కప్ టెన్నిస్ ఫైనల్స్ సింగిల్స్‌లో అమెరికాకు చెందిన ఆర్థర్‌యాష్ నిన్న భారత్‌కు చెందిన ప్రేమజిత్‌లాల్‌ను 6—2, 5—7, 6—2, 6—4సెట్లలో వోడించి తన దేశానికి 1—0 ఆధిక్యతను సంపాదించాడు.

పార్లమెంటు శీతాకాల సమావేశం

సాఫీగా జరిగేందుకు ప్రతిపక్షాలతో చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 10: సోమవారంనుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశంలో సభాకార్యక్రమాలు సాఫీగా జరిగేటట్లు చూడడం కోసం ప్రతిపక్షాలతోను బృందాలతోను ఉమ్మడిగాను, విడివిడిగాసమంత్రతిపక్షులు జరపాల్సిన ఉద్దేశం తనకు కలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, కాంగ్రెస్ ప్రధాన సచివుడు అయిన డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు. ప్రతి పక్షాలతో ఈ సమావేశం వచ్చే వారంలో జరుగ వచ్చునని ఆయన చెప్పారు.

విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానం పార్లమెంటులో ప్రతిపాదించబడినట్లయితే దానిపై ముఖాముఖి ఎదుర్కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

పార్లమెంటు గత సమావేశం ముగిసేనాటికి పరిశీలనలో వున్న 43 బిల్లులతో(వీటిలో 12 పరిశీలన సంఘాల ముందు వున్నాయి) పాటు 30 కొత్తబిల్లులు ఈ సమావేశంలో పరిశీలనకు వస్తాయి. అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్, భారతీయ రైల్వేల సవరణ ఆర్డినెన్స్‌ల స్థానే ప్రతిపాదించబడే బిల్లులకుఅత్యధిక ప్రాధాన్యమిస్తారు.

డా॥ గ్రంథే రఘురాము గుప్త

రడుపు నొప్పి (గ్యాస్ట్రిక్ అల్సర్) పూర్తిగాబాగైనదిః వైద్యశ్రీ గ్రంథే రఘురాములుప్త గారికి నమస్కారములు. నా భార్యయగు తిమ్మక్క కడుపునొప్పితో (పేపులో వుంది) 5సంవత్సరములుగా బాధపడుచుండెను. కడుపు నొప్పితో ఆమె మెలికలు తిరిగి పోయుండిది. కేవలం ద్రవపదార్థములు సేవించినను బాధ విపరీతముగా నుండెడిది. పరమేశ్వరుని దయవలన మీ అవుషధము సేవించు భాగ్యము కలిగినది. ఆమెకు పూర్తిగ ఆరోగ్యము కలిగినది. మీ మేలు మరువజాలను.
జి. రామదాను, వరఫ్ దాసన్న, బైల్వే హుండేకారి, అనంతపురం గ్రామం అండ్ జిల్లా.

వివరములకు:
అమరజ్యోతి ప్రొడక్ట్స్
పి బి. నం. 26, మార్కాపురం పోస్టు, కర్నూలు జిల్లా. ఫోన్: 22.

— SUVARNA

రావల్పిండిలో తిరిగి పోలీసు కాల్పులు

ఇద్దరి మృతి : కర్ఫ్యూ పొడిగింపు

రావల్పిండి, నవంబర్ 10: పోలీసులు నిన్న ఇక్కడ ప్రదర్శకులపై కాల్పులుజరపడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

రావల్పిండిలోను, తదితర పాకిస్తానీ నగరాలలోను దవర్జన్య పూరితమైన సంఘర్షణలు ప్రారంభమై నిన్నటికి మూడవరోజు.

ప్రతిపక్ష నాయకుడు భుట్టోకు స్వాగతమిచ్చే సభలను నిషేధిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వును గురువారంనాడు 3000 మంది విద్యార్థులు తిరస్కరించడంతో గొడవ ప్రారంభమైనది. ఆనాడు పోలీసు కాల్పులలో ఒక విద్యార్థి మరణించాడు.

ప్రభుత్వం మొన్న రాత్రి రావల్పిండికి సైన్యాన్ని పిలిపించి, కర్ఫ్యూను విధించింది.

రావల్పిండిలో మొన్న రాత్రి విధించిన కర్ఫ్యూను మరో వారం రోజులపాటు పొడిగించారు.

పరిస్థితి ఏ మాత్రం ప్రశాంతంగా లేదని నిన్న కాల్పుల అనంతరం ఒక అధికార ప్రకటన వెలువడింది.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ తన వర్యటను ప్రారంభించిన పెషావర్‌లో పోలీసులు నిన్న విద్యార్థులపై బాష్పవాయువును, లాఠీలను ప్రయోగించారు.

ఆస్తులను తగులబెట్టబోయిన గుంపుపై నిన్న రావల్పిండిలో పోలీసులు కాల్పులు జరపడంవల్ల ఇద్దరు మరణించారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

మద్రాసులో 2 కార్లు, ఆటోరిక్షా ఢీ

ఒక వృద్ధుని దుర్మరణం

మద్రాసు, నవంబరు 10 : నిన్నఇక్కడ మవుంటురోడ్డులోని ఆనంద్ సినిమా థియేటర్‌కు ఎదురుగా ఒకకారు, టాక్సీ, ఆటోరిక్షా, సైకిలు ఢీకొన్న ప్రమాదంలో ఒక 60 ఏళ్ల వృద్ధుడైన పాదచారి మరణించాడు.

గాయపడిన కారు డ్రయివరును, సైకిల్ తొక్కుతున్న వ్యక్తిని రాయపేట ఆసుపత్రిలో చేర్చారు.

షిల్లాంగ్, నవంబరు 10 : యునైటెడ్ ఖాసీ, జైంటియా హిల్స్‌లో పోలీసులు నిన్న, ఈవేళ జరిపిన [illegible] దాడులలో లైసెన్సులేని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

బీడీల ఎగుమతి అవకాశాలు

ఉత్పత్తిదారులకు శ్రీ వీరేంద్రపాటిల్ సూచన

మంగుళూరు, నవంబరు10:దేశంలో కుటీర పరిశ్రమ లన్నింటిలో బీడీ పరిశ్రమ పెద్దదనీ, యీ పరిశ్రమ మూలంగా 10 లక్షలమందికి పైగా ప్రజలకు ఉపాధిలభిస్తున్నదనీ మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పి. వి. ఎస్. బీడీస్ మంగళూరు సంస్థ వజ్రోత్సవాలను నిన్న ఇక్కడ ప్రారంభించిన అనంతరం శ్రీ వీరేంద్రపాటిల్ మాట్లాడుతూ, దేశంలో ఉత్పత్తిఅయే 50 లక్షల కిలోగ్రాముల పొగాకులోను, సుమారు 1 లక్ష కిలోగ్రాముల పొగాకు బీడీల తయారీకి ఉపయోగించబడుతున్నదనీ, దేశంలో ప్రతిరోజూ 100 కోట్ల బీడీలు తయారు చేయబడుతున్నవనీ అన్నారు. బీడీలపై ఎక్సైజుసుంకంవలన ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రు 35 కోట్లు ఎక్సైజు సుంకం ద్వారా లభిస్తుందనీ, రవాణా ఛార్జీలు రూపేణా రైల్వేలకు సంవత్సరానికి రు 15 కోట్లు లభిస్తుందనీ కూడా శ్రీ పాటిల్ తెలియచేశారు.

దక్షిణ కెనరా జిల్లాలో సుమారు 75 వేల మంది—ఎక్కువగా స్త్రీలు—యీపరిశ్రమలో పని చేస్తున్నారనీ,లోజాకు 4వ్వర కోట్ల బీడీలు ఉత్పత్తి చేస్తున్నారనీ అన్నారు. బీడీలకు విదేశీ మార్కెట్టు లభించే ప్రయత్నం చేసి దేశానికి అత్యవసరమయిన విదేశీ ద్రవ్యం ఆర్జనకు తోడ్పడవలసిందిగా బీడీ ఉత్పత్తిదార్లను ఆయన కోరారు.

బీడీలకు చుట్టే ఆకుల వైసూరు అడవులలోనే లభించగలవేమో రాష్ట్ర అటవీ శాఖ అధికారులతో చర్చించగలమని ఆయన తెలియచేశారు.

సమాచార కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 10: వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానం సమాచార కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడానికి దేవాలయ ధర్మకర్తల సంఘం తీర్మానించింది. సమాచార కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేస్తారు.

థియూతో బంకర్ సమావేశం

శాంతి చర్చల ప్రతిష్ఠంభన తొలగింపుకుఅమెరికన్ల కృషి

సైగాన్, నవంబరు 10 : అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్‌బంకర్ నిన్న ఉదయం దక్షిణ వియత్నాం అధ్యక్షుడు శ్రీ గుయెన్ వాన్‌థియూను అధ్యక్ష భవనంలో కలుసుకొని, వియత్నాంపై ద్విపాక్షికమైనశాంతిసంభాషణలు జరగాలని థియూ చేసిన కొత్త ప్రతిపాదన గురించి చర్చలు జరిపారు.

సమావేశం గంటసేపు జరిగినదని అమెరికా రాయబార కార్యాలయం ప్రతినిధి స్పష్టంగా చెప్పారు గాని, సమావేశం గురించి ఆయన ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు అని యు. పి. ఐ. భోగట్టా.

"మా పక్షం—మీపక్షం" శాంతి సంభాషణల సూత్రానికి శ్రీ థియూ ఆమోదం పొందటానికి, వాషింగ్టన్ చేస్తున్న ప్రయత్నాలు కొనసాగించటానికే ఈ సమావేశం జరుపబడిందని అభిజ్ఞవర్గాలవారు తెలియచేశారు.

ఇట్టి సూత్రాన్ని ఎన్నటికీ అంగీకరించమని శ్రీ థియూ మొన్న ప్రకటించారు.

పారిస్‌లో అమెరికన్ దౌత్యప్రతినిధుల కృషి

దక్షిణ వియత్నాం శాంతి సంభాషణలలో పాల్గొనేందుకు వీలు అయేట్టు ఉత్తర వియత్నాం వారితో సంభాషణలు జరిపి వారితో అంగీకార సూత్రాలను కుదుర్చుకొనుటకు నిన్న పారిస్‌లో అమెరికన్ దవుత్య ప్రతినిధులు కృషి చేస్తున్నారు.

అమెరికా, ఉత్తర వియత్నాం సంభాషణలు ఈ వారాంతంవరకు కొనసాగగలవని అమెరికన్ ప్రతినిధులు తెలియచేశారు.

అయితే ప్రతిష్ఠంభన ఏర్పడిన వియత్నాం శాంతి సంభాషణలు తొందరలో తిరిగి ప్రారంభం అయే అవకాశం కనపడటంలేదని దవుత్య వర్గాలవారు పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గంలో ఒక భాగంగా తప్పనిసరి విధంగా విదుల్‌కాంగ్‌వారు హాజరయితే సంభాషణలో పాల్గొనుటకు దక్షిణ వియత్నాం నిరాకరించటమే సమస్యలో కొలికిపూసగా తయారైనది.

ఉద్యోగులు ఉద్యోగాలు

హైదరాబాద్, నవంబరు 10 : జిల్లా జడ్జీ శ్రీ ఎం. ఎస్. నారాయణాచార్యులును సిటీ సివిల్ కోర్టు పస్టు అడిషనల్ చీఫ్ జడ్జీగా నియమించారు.

శ్రీశైల క్షేత్రమున
మహా రుద్రయాగము
11-11-68 నుండి 21-11-68 వరకు
పూర్ణాహుతి 21-11-68 తేదీన
జరుగుచున్నది
శ్రీశైల దేవస్థానము

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు 5-50 (1) కోక్కోకశాస్త్రం (2) వివాహగీత (3) చుంబన పద్ధతులు. (4) 84 ఆసనములు (5) రహస్య సోటో అల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగు అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13. Aligarh

1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద యే పువ్వుపేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు సంవత్సరములో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, కలిసి వచ్చే స్నేహితులు, వివాహం మరియు సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతిచేసుకొను విధానములు రు. 1—25 లకే పంపెదము. పోస్టేజీఅదనం. ఒకరు పాదాచినత్పస్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86. JULLUNDUR CITY

మూలశంకరు
త్వరగా
కష్టకరమైన
వాడుసాతో
[illegible]
అవసరములేదు!

[illegible] బాధ ఉందా? తీవ్రంగా దురద [illegible]? మంటలా నెత్తురు పడుతుందా? ఆపరేషనైన చికిత్స ఎంతమాత్రము కాదు. [illegible] చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిణామాలు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనివరి [illegible] పొందండి. ఇది నమ్మకమైన ఔషధము మూలశంక విశేషనము. 108 దేశాలలో వైద్య అందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సాలు తక్షణం గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమని పించదు. "హెడెన్‌సాలు" ఉండే అపూర్వమైన మందుల సాపర్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను మూలకింద జేసి ఆరోగ్యకరమైన టిస్యూ కణజాల వృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూల శంకలకు సకాలంలో హెడెన్‌సాలు చికిత్స చేసుకుంటే [illegible] శస్త్ర చికిత్స అవసరం ముందుకు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు విషయము లేవు.

ఆకర్షణీయ అక్షరాల సూచనలు అనుగుణంగా [illegible] తయారు చేయబడుతున్నవి.

DR. DALAR COMPANY
337. తంబుచెట్టి స్ట్రీట్
మద్రాసు-1.

ప్రసిద్ధి పొందిన రెమెడీ అందరివద్ద లభిస్తుంది.



గాజు సీసాల ఆకర్షణీయత

మీ దృష్టిని గురించి మీరు గర్విస్తుంటే, దానిని గాజు సీసాలో పెట్టి అందంగా చూపెట్టండి. అని ఫార్మసూటికల్స్, కాస్మెటిక్స్, ఔషధాలు, త్రాగే సోడా, జిగురులు లేక నీరాలు అయినా, అజిత్ గాజు సీసాలలో పెట్టిన, అవి అందంగా, ఆకర్షణీయంగా కనబడతాయి.

AJIT
Registered Trade Mark

అజిత్ గ్లాస్ వర్క్స్ ప్రయివేటు లిమిటెడ్

ఫ్యాక్టరీ: స్వామి వివేకానంద రోడ్, జోగేశ్వరి, బొంబాయి-60, ఫోన్: 671[illegible]
ఆఫీసు: 89 మహమ్మదలీ రోడ్, బొంబాయి-3. ఫోన్: 321702

స్వంత వినియోగదార్ల సైకిళ్ళపై పన్ను రద్దు

హైదరాబాద్ కార్పొరేషన్ బడ్జెట్‌లో మునిసిపల్ కమిషనర్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 10:

జంటనగరాలలో స్వంత పనులకు వినియోగించుకునేవారి సైకిళ్ళపై వచ్చే యేడాది ఏప్రిల్ నుంచి పన్ను వసూలు చేయరాదని హైదరాబాద్ కార్పొరేషన్ కమిషనుకి శ్రీ ఎన్. రాఘవ సూచించారు.

జంటనగరాలలో మొత్తం 65 వేల సైకిళ్లు వున్నాయి. కమిషనర్ సూచనను స్థాయీ సంఘం ఆమోదిస్తే, వీటిలో 55 వేల సైకిళ్ళకు పన్నులబాధ తొలగిపోతుంది.

మునిసిపల్ కమిషనర్ వచ్చే ఏడాదికిగాను సమర్పించిన కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదనలలో పై విధంగా సూచించారు. ఈ బడ్జెట్టు కార్పొరేషన్ స్థాయి సంఘానికి నిన్న సమర్పించబడింది.

పాతిక 100 రూపాయలకు మించని మధింపు విలువగల ఆస్తులను వాటి యజమానులు స్వీయోపయోగానికి వినియోగించుకుంటే, అలాంటి ఆస్తులను అన్ని రకాల ఆస్తి పన్నులనుంచి 1969 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి మినహాయించాలనికూడా కమిషనర్ తరపున బడ్జెట్‌లో సూచించారు.

ఈ సూచనను ఆమోదించడం జరిగితే జంటనగరాలలోని 30 వేల పేద కుటుంబాలకు ప్రయోజనం ఉంటుందని కార్పొరేషన్ వర్గాలవారు చెప్పారు. సైకిళ్ళు లేకపోతే కుటుంబాలలో అధికభాగం ఒక గతిలోను, లేదా వూరిళ్ళు, రిక్షాలవద్దలోవున్న ఇతర ఇళ్ళలోను నివశిస్తున్నారని పేర్కొనబడింది.

పేదప్రజలకు కొంత వెసులుబాటు కలిగించేనిగా వున్నందున తన సూచనలను ఆమోదించ వలసిందిగా మున్సిపల్ కమిషనర్ శ్రీ రాఘవ, స్థాయి సంఘాన్ని గట్టిగా కోరారు.

ఆయన, 41177388 రూపాయలుగల సమస్థాయి (ఆదాయ వ్యయాలలో) బడ్జెట్‌ను సమర్పించారు.

ఇక మూడవ ముఖ్య సూచన: పన్నులు చెల్లించేరూ ఏడాదిపన్నును ఆరు మాసాలలోనే చెల్లించే పక్షంలో పన్నుల మొత్తం విలువపై అయిదు శాతం రిబేటు ఇవ్వడానికి అంగీకరించాలని కమిషనర్ సూచించారు.

బిల్కలెక్టర్లకు పన్నుల వసూళ్ళలో తగు ప్రోత్సాహమిచ్చేందుకు ఒక శాతం బోనసుగా ఇవ్వాలని కూడా ఆయన సూచించారు.

స్వంతపనులకు వినియోగించుకునేవారి సైకిళ్ళ పై పన్ను రద్దు చేయాలని తన సూచన సముచితమైనదేనని కమిషనర్ పేర్కొంటూ, సైకిల్ అనేది పేదవారికి ప్రయాణసాధనమని, నగర ప్రజలలో అధిక సంఖ్యాకులు, ముఖ్యంగా కార్మికులు, ఇతర పని వారువున్నారని, అందు చేత యజమాని ఉపయోగించే సైకిళ్ళపై పన్ను రద్దు చేయడం పూర్తిగా సమర్థనీయమని, కాని అడ్డాకు భద్రపరుచే షాపులోని సైకిళ్ళపై పన్ను వసూళ్ళకు అవకాశమేలేదని ఆయన వివరించారు. ఈ పన్ను రద్దు చేయడానికి ప్రభుత్వామోదం అవసరమని ఆయన తెలిపారు.

ఆస్తిపన్ను లెక్కల విధానాన్ని కూడా కార్పొరేషన్ సముచితంగానే అవలు పరుస్తున్నదని క్రమానుగతమైన ఆస్తిపన్ను విధానాన్ని కార్పొరేషన్ ఆమోదించడం సముచితమేనని ఈ విధానం అమలులోకివస్తే, ఆదాయంపన్నుల వలే, ఆస్తిపన్ను విషయంలో కూడా కొంత మినహాయింపు సరియైన విధంగా ఏర్పరచడం కూడా సమంజసమేకాగలదని కమిషనర్ పేర్కొన్నారు.

1969 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి పాతిక మధింపు విలువ 100 రూపాయలకు మించనటువంటి అన్నిరకాల ఆస్తులపై, ఆస్తి పన్ను రద్దుచేయాలన్న తన సూచనను ఆయన పునరుద్ఘాటించారు.

ఆస్తిపన్ను ప్రస్తావించి, ప్రతి యేడాది లోను మొదటి అర్ధభాగంలో ఈ పన్ను సక్రమంగా చెల్లింపబడటంలేదనివన్నులు వసూళ్ళు చేసే యంత్రాంగం మొదటి ఆరు మాసాలలోను పనిలేకుండా వుండటం, సంవత్సరం మధ్యభాగంలో వసూళ్ళ విషయంలో అనేక నిక్కచ్చులకు లోను కావడం సరిపాటిగా వున్నదని, అందుచేత మొత్తం ఆస్తిపన్నునుమొదటి ఆరునెలలోనే చెల్లించేవారికి అయిదు శాతం రిబేటు ఇవ్వాలని, అదే విధంగా బిల్లు కలెక్టర్లు సంతృప్తికరంగా వసూళ్ళు చేయడానికిగాను వారిని ప్రోత్సహించేందుకు ఒక శాతంబోనసు ఇవ్వాలని కమిషనర్ సూచించారు.

ఆస్తిపన్నులలో రిబేటు బిల్లుకలెక్టర్లకు ఒక శాతం బోనసు చెల్లించడం ద్వారా కార్పొరేషన్‌కు వచ్చేఆదాయంలో పాలుకు రెండు లక్షల రూపాయలు లోటు వస్తుందని, ఈ లోటును, వసూళ్ళ పనిని మెరుగుపరచడం ద్వారాను, పన్నుల బకాయిలు తగ్గిపోయేటట్టు చేయడం ద్వారా భర్తీ చేయవచ్చునని ఆయన చెప్పారు.

కమిషనర్ చేసిన మూడు ప్రతిపాదనలను ఆమోదించి అమలుజరిపితే కార్పొరేషన్ రాబడిలో ఆరు లక్షల రూపాయలు లోటు వస్తుంది.

తాను నిజాం ఆస్తులను అంచనా వేశానని, వీటి ద్వారా మూడు లక్షల రూపాయలు అదనపు రెవిన్యూ వస్తుందని, మిగతా మూడు లక్షలను ఆస్తి పన్నులను కట్టుదిట్టంగావసూలు చేయడం ద్వారా సంపాదించ వచ్చునని కమిషనర్ వివరించారు.

కార్పొరేషన్ చేసే ఖర్చు రోజు రోజుకు పెరుగుతుందనా రాబడిలో దీనికి తగిన విధంగా పెరుగుదల కనిపించడంలేదని, కార్పొరేషన్ వారు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికి పన్నులు, సుంకాలకు బదులుగా నిర్ణీత మొత్తాలలో నిష్ట పరిహారాలు చెల్లించబడుతుండటం విచారకరమని కమిషనర్ శ్రీ రాఘవ అన్నారు.

మునిసిపల్ డిస్పెన్సరీలను త్వరలో తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్పొరేషన్ వత్తిడి చేయగలదని, రెండు మూడు డిస్పెన్సరీలలోను మిగతావన్నీ నష్టంలోనే నిర్వహింపబడుతున్నవని, అందుచేత నష్టరాయకంగావున్న డిస్పెన్సరీల నన్నింటిని మూసివేయవచ్చునని కమిషనర్ సూచించారు.

—:o:—

ముఖ్యమంత్రికి శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: విశాఖపట్టణానికి పారిశ్రామిక అవసరాలకు, మంచి నీటికి, పిశైతే వ్యవసాయానికి కూడా గోదావరినుంచి నీరు సరఫరా పథకాన్ని వెంటనే అమలుచేసి, ఏర్పాట్లు చేయాలని పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డికి విజ్ఞప్తిచేశారు.

విజయనగరం మంచినీరు సరఫరా పెరుగుదల చేసే పథకం కూడా ప్రభుత్వం తీవ్రంగా అమలుజరియాలని కోరారు.

నిర్మాణపు పనికి ప్రతిదానికి ప్రభుత్వానికి స్థానిక సంస్థలు చెల్లించే శాతం వసూలు (సెస్ చార్జీలు) అపుచేయాలని కూడా వారు సూచించారు.

అనుబంధములకు కేంద్ర గిడ్డంగినుంచి సరఫరా చేసే ఏర్పాటు బజులు ఎక్కడ కక్కడ దగ్గరలో అనుబంధ సంస్థల ద్వారా పన్నులు పుండాలని కోరారు.

విక్రమ దేవవర్మ శత జయంతి ఉత్సవ సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

—:o:—

సూపర్‌వైజర్ల సర్వీసులు

క్రమబద్ధంచేసే ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: సూపర్‌వైజర్లుగా నియమితులైన హెడ్‌సీర్ల సర్వీసును, వారు అలా నియమించబడిన తేదీ నుంచి క్రమబద్ధం చేస్తున్నారు.

నాన్-గెజిటెడ్ టెక్నికల్ ఆఫీసర్ల సంఘం చేసిన విజ్ఞప్తుల ఫలితంగా ఈ ఏర్పాటు జరుగుతున్నది. ఈ సంఘంవారు పేరొక పత్రికా ప్రకటనచేస్తూ, హెడ్‌సీర్ శ్రేణిలో వుండి, సర్వీసు క్రమబద్ధం కాని వారు వెంటనే ఈ సంఘం కార్యదర్శి (46—ఎ క్లాస్, లాలా జిల్ హోటల్ సమీపంలో, న్యూమలక్‌పేట, హైదరాబాద్—36) కి వ్రాయాలని కోరారు.

విజయవాడ, నవంబరు 10: ఆంధ్రప్రదేశ్ కృష్ణా బలిజసంఘ కార్యవర్గం ఛక్కడ శ్రీ అన్నం సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ కృష్ణాబలిజ సంఘ సర్వసభ్య సమావేశం చీరాలలో డిసెంబరు మొదటి వారంలో జరపటానికి నిశ్చయించారు.

తుఫానువల్ల కృష్ణాజిల్లాలో పంటలనష్టం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10: ఇటీవల కోస్తాప్రాంతంలో వచ్చిన తుఫాను, కుంభవృష్టివలన కృష్ణా జిల్లాలో బందరు, కైకలూరు, గుడివాడ, దివి తాలూకాలలో పంటలు, వివాహ గృహాలు తీవ్రంగా దెబ్బతిని, అపారమైన నష్టం సంభవించిందని కృష్ణాజిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడొక పత్రికా ప్రకటనలో చెప్పారు.

శ్రీ కృష్ణారావు, శ్రీ మంటా కృష్ణమూర్తి (ఎమ్. ఎల్. సి.) ఈ పరిస్థితిని వివరిస్తూ, ఆహార మంత్రి శ్రీ వి. బి. రాజు, నీటి పారుదల మంత్రి శ్రీ సీలం సిద్ధారెడ్డి గారలకు వివిధ పత్రాలు సమర్పించారు.

శ్రీ సిద్ధారెడ్డి ఒకటి రెండు రోజులలో ఈ ప్రాంతాలు సందర్శిస్తున్నారు.

శ్రీ మండలి కృష్ణారావు తమ పత్రికా ప్రకటనలో ఇలా చెప్పారు:

"నవంబరు 5, 6, 7 తేదీలలో వచ్చిన తుఫానువల్ల, కుండపోత వర్షం వల్ల, బందరు, కైకలూరు, గుడివాడ, దివి తాలూకాలలో పైర్లు జలమయమైనవి. బందరులో 40 దుకుణ్ల వర్షంవల్ల వీధులు, మంచిగా కాల్వలు నిండి, పట్టణాన్ని జలమయం చేశాయి. పేదల గుడిసెలు నీటిలో మునిగిపోయాయి. అయిదువేల మంది నిరాశ్రయులైనారు. ఆర్. టి. సి. బస్సు డిపోలో రెండు అడుగుల నీరు నిలవడమే. బందరు నుంచి వెళ్లే రహదారి మార్గాలన్నీ నీటిలో మునిగివుండటమే గాక గండ్లు పడడంవల్ల, కొన్ని మార్గాలలో బస్సులు నడవడంలేదు.

"దివి తాలూకాలో గుంతరు, అయినంపూడి మురుగు కాల్వలు, బందరు తాలూకాలో లజ్జబండ ముదేగు కాలువ, గుడివాడ తాలూకాలో చంద్రయ్య కాలువ, కైకలూరు తాలూకాలో కొమ్మిలేరు, వుల్వ కాలువలు పొంగి పంట చేలు మునిగిపోయినవి.

చేపలపోయినవి. పైరులమీద అడుగు నుండి రెండు అడుగులనీరు వున్నది. కాలవల మరమ్మతులు లేక నీరు లాగుటలేదు.

"తుఫాను వలన సముద్రము పొంగుట వలన మురుగు కాల్వలనీరు త్వరితంగా పోవడం లేదు. ఇందువల్ల పంటలకు పూర్తి ప్రమాదం వుందని రైతులు ఆందోళన పడుతున్నారు."

నిరంజనరావు విజ్ఞప్తి

బందరు, నవంబర్ 10: కోస్తాఆంధ్ర జిల్లాలలో లంటేలు కురిసిన భారీవర్షాలవల్ల పంటచేలకు భారీనష్టం వాటిల్లినట్లు శాసన సభ్యులు శ్రీ బి. నిరంజనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షంవల్ల పంటచేలకు గుడిసెలవాసులకు తీరనినష్టం వాటిల్లిందని కూడా ఆయన అన్నారు. కోస్తాతాలూకాలలోని చివరి సాగు భూములకు అనావృష్టి ప్రాంతంలో నీరు లభ్యం కాక ఎక్కువగాసాగుచేయక, సాగు చేసిన దాంట్లోమిగిలిందిమొన్నవర్షాలకుపూర్తిగాతుడిచి పెట్టుకు పోయిందన్నారు. అనేక ప్రాంతాలలో పంటచేలు పైగా రెండు అడుగుల నీరు ప్రవహిస్తున్నదన్నారు. పదిరోజులలోగా ములక తగ్గే అవకాశం లేదు. అచేక హరిజన వాడలు నీటిమునిగివుండుట గురి అయినాయి, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయినారని శ్రీ నిరంజనరావు పేర్కొన్నారు.

ఆరునెలలపాటు తిన్న వసూళ్ళు నిలుపుదల చేయాలని ఇళ్ళు కోల్పోయిన వారికి సత్వర సహాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మొత్తం 10 కోట్ల రూపాయల మేరకు నష్టం సంభవించి నట్లుగా ఆయన పేర్కొన్నారు.

తాడేపల్లిగూడెంలో జనసంఘం

భీమవరం, నవంబరు 10: తాడేపల్లిగూడెంలో శ్రీ గొల్లపూడి రాధాకృష్ణమూర్తి అధ్యక్షులుగా, పోతుకూచి సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా జనసంఘం తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేశారు. పదకొండుమంది సభ్యులుగల ఈ కమిటీలో శ్రీ ఆకు విశ్వేశ్వరరావు, ఎస్. అప్పిరెడ్డి, బాస్కరరావు వెంకటేశ్వరరావు ప్రభృతులు ఉన్నారు.

జిల్లా కార్యదర్శి కె. ఎల్. నరసింహారావు జనసంఘం ఆదర్శాలను వివరించారు. జిల్లా అసైజింగు కార్యదర్శి పి. బి. వెంకటాచారి సహకార్యదర్శి టి. రామమూర్తి శర్మలుపాల్గొన్నారు. కొద్దిరోజులలో భీమవరం, పాలకొల్లు, నర్సాపురం పట్టణాలలో జనసంఘం కమిటీల ఏర్పాటు కొరకు ప్రయత్నాలు సాగుతున్నాయి.



ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఈ నెల 2 వ తేదీన జాతీయ పిడుపు ఉద్యమం సమావేశం సమావేశాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర వార్తలు

దివితాలూకా వెనుకబడిన తరగతులు

అవనిగడ్డలో కార్యకర్తల సమావేశం

అవనిగడ్డ, నవంబర్ 10: దివితాలూకా వెనుకబడిన తరగతుల కార్యకర్తల సమావేశము కృష్ణాజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. కం సూర్యప్రసాదరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. పెద్దముదికార్యకర్తలు తాలూకా నలుమూలలనుంచి విచ్చేశారు. తాలూకా కన్వీనరు శ్రీ చింతాడ దాలయ్యాచారి అభ్యాగతులకు స్వాగతం చెప్పారు.

మాజీఆరోగ్యశాఖామంత్రి శ్రీ తాళ్ళగడ్డ జవరామప్రసాద్‌బహద్దూర్ సభకు ప్రారంభిస్తూ, వెనుకబడిన తరగతులవారు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, విద్యా విషయములలో చాలా వెనుకబడియున్నారనియు, ప్రభుత్వం వీరికి తగు చేయూతనిచ్చి అభివృద్ధిలోకి తీసుకురావలసినదిగా విజ్ఞప్తి చేస్తూ, వెనుకబడినతరగతులవారికి తమ సంపూర్ణసహకారము అందజేయగలమన్నారు. సభాధ్యక్షులు ప్రసంగిస్తూ, కార్యకర్తలు సంఘీయముగా పురోభివృద్ధికి ఐక్యతతో పాటుపడవలసిన అవసరము వివరించారు. సభలో శ్రీయుతులు వేమూరి నారాయణమూర్తి, పోతాబత్తుల బసవయ్య, బట్టు వెంకటకోటేశ్వరరావు, సూరగాని బసవయ్య ప్రభృతులు సంఘ పటిష్టతను, దురాచార నిర్మూలనను, ఆర్థిక పురోభివృద్ధికి సలహాసూచనలు చేస్తూ ప్రసంగించారు.

తాలూకా సమితి జరుపుటకుగాను ఈ క్రిందివారితో అనుగు సంఘము ఏర్పాటు చేశారు. అధ్యక్షులు: శ్రీ సి. కం సూర్యప్రసాదరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పోతాబత్తుల బసవయ్య, శ్రీ బట్టు వెంకటకోటేశ్వరరావు, శ్రీ పెద్ది అర్జునుడు, శ్రీ సోవిదేవి సముద్రుడు, ప్రధానకార్యదర్శి: శ్రీ చింతాడ దాలయ్యాచారి, సహాయ కార్యదర్శి: శ్రీ సి. కం అర్జునరావు, శ్రీ తమ్ము నాగేశ్వరరావు, శ్రీ పెద్ది ఆదిసేషుడు, శ్రీ బత్తుల బసవయ్య 15 మంది కార్యవర్గ సభ్యులు ఉన్నారు. శ్రీ చింతాడ దాలయ్యాచారి అభినందనలు తెలిపారు.

దక్షారామంలో ప్రయాణీకుల విశ్రాంతి గృహం

(స్వకీయ విలేకరి)

కాకినాడ, నవంబర్ 10: దక్షారామం బస్సు స్టాండువద్ద ప్రయాణికుల విశ్రాంతిగృహాన్ని నిర్మించిన సేట్‌బస్సీలాల్ అవుదార్యాన్ని ప్రశంసించారు.

జైనగరు శ్రీ నందిన విజయరాజు మహారాజు ఇక్కడకు 17 మైళ్ళ దూరంలో ఉన్న దక్షారామంలో పూజాదికం జరిపారు.

ప్రయాణీకుల విశ్రాంతి గృహాన్ని తాను నిర్మించానని, దానిని స్థానిక పంచాయితీ వారికి అప్పగించుచున్నని సాగరం చెబుతూ సేట్ బస్సీలాల్ అన్నారు.

శ్రీ బదరీనారాయణులునాని, శ్రీ మహేంద్ర శ్రీ మోతీలాల్‌లు సేట్ బస్సీలాల్ దాన శీలతను త్యాగనిరతిని ప్రశంసించారు.

శాసన సభ్యుడు శ్రీ నున్నా వీరరాజు, పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ జగన్నాథరావులు కూడా ప్రసంగించారు.

శ్రీ బస్సీలాల్ వందన సమర్పణ చేశారు.

ఎదురుమొండి పంచాయితీ భవన ప్రారంభోత్సవం

అవనిగడ్డ, నవంబరు 10: దివి తాలూకా ఎదురు మొండి పంచాయితీ నూతన భవనాన్ని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

సమితి అధ్యక్షులు శ్రీ లద్దపురెడ్డి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. ఎస్. ఎం. శ్రీ సైకం నాగలింగం స్వాగతం చెప్పారు.

ఎదురు మొండి వ్యవసాయ కేంద్రం, గిడుగు దిబ్బ సంపింగ్ స్కీము ప్రాముఖ్యాన్ని శ్రీ కృష్ణారావు తమ ప్రసంగంలో వివరించారు.

శ్రీ కె. బ్రహ్మయ్య, శ్రీ మద్ది వెంకట్రావయ్య, శ్రీమతి శోభనాచలమ్మ, డాక్టర్ ప్రసాద్‌లు సభలో ప్రసంగించారు.

కుటుంబ నియంత్రణ అవశ్యకత

బి. ఎన్. మూర్తి సూచన

శ్రీకాకుళం, నవంబరు 10: కేంద్ర ప్రభుత్వంలో ఉపమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి ఇటీవల పాగిలేనిని పొగిరి కుమ్ము చికిత్సా కేంద్రం సందర్శించారు. ఈ కుమ్ము చికిత్సా కేంద్రాన్ని డెన్మార్క్‌వారు నిర్వహిస్తున్నారు.

జిల్లా పరిషత్ అసెంబ్లీ హాలులో జిల్లా పరిషత్ సభ్యుల చర్చలేర్పరచి ప్రసంగిస్తూ శ్రీ మూర్తి, సంతాన నిరోధం దేశ అభివృద్ధికి తప్పనిసరి అని పేర్కొన్నారు.

శ్రీ మూర్తి పెక్కుల కూడా సందర్శించారు.

శ్రీ కాకుళం జిల్లాలో మరో రెండు నెలల్లో పర్యటించగలమని, శ్రీకాకుళం జిల్లా పర్యటించవలసిందిగా అడిగిన విలేకరులకు శ్రీ మూర్తి తెలియచేశారు.

శాసనమండలి సభ్యులకు సన్మానం

శ్రీకాకుళం జిల్లా జనసంఘం ఆధ్వర్యంలో ఎట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుంచి శాసన మండలి సభ్యులుగా ఎన్నికలయిన శ్రీ అచ్యుతరామరాజు, శ్రీ కూర్మా చార్యులు, పీఠాధిపతి సన్మాన సభ జరిగింది.

శ్రీ పి. వి. నరసింహంతరావు సన్మానం జరుపబడే శాసన మండలి సభ్యులను పరిచయం చేశారు.

న్యాయవాది సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. లక్ష్మణరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పుల్లెల సీతారామయ్య, సమ్మా జగన్నాథం, టి. కుమారస్వామి, పి. వెంకటేశ్వరరావు, సుదర్శన పాత్రో, ఎ. ఎస్. నారాయణాచార్యులు, సోవ యాజులు ప్రసంగించారు.

సన్మానితులు ఉభయులూ, నిర్వాహకులకు ఉచితరీతిని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు (స్వ. వి.)

విజ. వాడసుండి జనగాం, అమలాపురంలకు బస్సులు

విజయవాడ, నవంబరు 10: ఆంధ్రప్రదేశ్ స్టేటు రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు మరో రెండు సర్వీసులను ప్రవేశపెడుతున్నారు. విజయవాడనుండి జనగాంకు, విజయవాడ నుండి అమలాపురం కు లూ నూతన బస్సులు నడుస్తాయి.

అమలాపురం పోయే బస్సు విజయవాడలో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి రాత్రి 10.30 గంటలకు అమలాపురం చేరుతుంది. మరల అక్కడ ఉదయం 6.30 గంటలకు బయలుదేరి విజయవాడకు 12.30 గంటలకు చేరుతుంది.

జనగాం వెళ్లే బస్సు విజయవాడలో ఉదయం 6.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1.45 గంటలకు జనగాం చేరుతుంది. చరల అక్కడ మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి విజయవాడకు రాత్రి 10.30 గంటలకు చేరుతుంది. ఈ బస్సు నందిగామ, జగ్గయ్యపేట, కోదాడ, సూర్యాపేట మీదుగా నడుతుంది. చార్జి రు. 8.65 పైసలు.

కాకినాడలో గోపాష్టమి

కాకినాడ, నవంబరు 10: గోపాష్టమి సందర్భంగా స్థానిక శ్రీ గోపాల గోసంరక్షణ సంఘం వారి గోశాలయందు కాకినాడ పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పుల్లా వెంకట రమణమూర్తి చే గోపూజ జరుపబడింది. గోసంఘం తొమ్మిదవ వార్షికోత్సవ సమావేశంలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ పుల్లా వెంకట రమణమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ కేలప్పన్, శ్రీ కునుసుంచి పాపారావు, కార్యదర్శులు శ్రీ బద్రి నారాయణలునాని, శ్రీ దర్శినాగేశ్వరరావు, కోశాధికారి: శ్రీ కొత్త సత్యన్నారాయణ 14 మంది డైరక్టర్లను ఎన్నుకొన్నారు.

శ్రీ పుల్లా వెంకటరమణమూర్తి అధ్యక్షతన శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో జరిగిన జహరంగు సభలో దీనతలపూడి విశ్వనాథరాజు సంస్థానకులైన శ్రీ బోధానంద పుత్రి మహారాణి మూర్తాదేవి "ప్రాణికోటిలో గోవు అత్యుత్తమమైనదని గోవు సర్వతత్వ వివరించారు.

ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు శ్రీ జటావల్లభుల పురుషోత్తం మాట్లాడుతూ, గీత, గంగ, గోవు ఈ గాయత్రియమని భారతీయ సంస్కృతికి చిహ్నము అనిలవ్వారు.

శ్రీ కొంపెల్లి సుబ్బారాయుడు కూడా ప్రసంగించారు. కార్యదర్శి కేసిరావు కందుకూరి మర్యాద చేశారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: నవంబరు 11 సోమవారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది 12 మంగళవారం తిథి మంచిది. సాయంత్రం గం. 5.8 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

ప్రయాణాలకు: నవంబరు 11 సోమవారం— తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. (మధ్యాహ్నం గం. 2.47 వరకు ధూమ్రయోగం మంచిది కాదు. తరువాత ధాత్రీయోగం మంచిది) 12 మంగళవారం. తిథి మంచిది సాయంత్రం గం. 5.8 వరకు నక్షత్రం మంచిది. (పర్వమానయోగం మంచిది) తరువాత మంచిది కాదు. (ఆనందయోగం మంచిది)

పర్వదినము. దుర్ముహూర్తమును గమనింపవలెను.

జన్మదినఫలం, నవంబరు 11— వృత్తి వ్యాపారాలలో ముందివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూరి చేయగలరు. కొంతమంది మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడ్డాయి. సహనముతో కూడిన వ్యవహారాలు మొత్తంమీద లాభిస్తాయి. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సాంఘిక వ్యవహారాలలో నూతన గౌరవాన్ని పొందగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. పదార్థులు కొంచెం ఖరీదు మీద కొనుగోలు జరగవచ్చు.

11-11-1968 సోమవారం

శ. సం. 1890 కార్తిక మాసం 20

మేషం

మీరు మొదలెట్టిన వ్యవహారాలలో ఆటంకాలు ఏర్పడతాయి. సాధారణంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. శతభిషా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వ్యాపారంలో మీరు ముందివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి శుభ సంతోషాలు లభిస్తాయి. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

తులం

వృత్తులలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాలలో మీ కృషి రాణిస్తుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

వృత్తి వ్యాపారాలలో అనుకొని చికాకులు మర్యాదతాయి. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. అధిక వ్యయం జరుగుతుంది. మూలా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

వ్యాపారంలో మీరు ముందివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి.

ఆంధ్రా మెట్రిక్ ఫలితాలు

వాల్తేరు, నవంబరు 10 : 1968 సెప్టెంబరులో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షా ఫలితాలు :

ఫస్ట్ క్లాస్ : క్లుప్తం. 388 563 1170 555 846 935 40 41

2239 508 45 631 33 883 90 994

3231 324 492 526 611 979

4271 81 451 531 624 830

5127 57 582 613 645 675 873 82 929

6089 345

7215 80 308 485 585 688 803 40 42 929

సెకండు క్లాస్ : 20 127 47 48 50 51 60 71 87 253 314 62 74 82 98 401 04 13 20 50 55 60 62 77 99 518 84 613 15 72 74 744 84 98 821 22 36 54 88 94 913 24 56

1056 142 57 59 91 215 20 31 55 81 355 58 62 64 78 400 20 25 37 50 81 97 500 08 09 28 34 36 45 59 88 726 39 56 88 861 64 76 91 93 900 11 17 19 28 31 42 50 53 58 60 65 83

2035 90 98 100 12 38 39 78 99 273 75 ఎ 98 349 50 67 403 29 43 59 68 525 55 79 85 605 10 18 27 28 32 59 712 16 96 829 44 46 63 71 77 87 88 89 92 961 63 67 75 79 83ఎ 99

3008 10 24 66 68 69 153 54 59 68 75 76 210 11 24 26 66 302 13 25 31 57 83 418 61 76 82 83 91 98 501 12 34 56 68 75ఎ 79 83 617 66 77ఎ 785 86 90 808 61 74 965 67 86 96

4028 30 52 61 63 70 81 89 107 10 28 91 206 63 69 70 78 80 92 330 37 38 55 62 69 84 85 87 97 405 09 18 29 30 36 49 50 56 73 81 84 86 515 33 39 43 56 64 65 74 95 604 42 94 740 819 48 49 50 52 78 903 28 33 88

5055 125 34 38 51 53 249 348 52 419 30 46 47 54 55 68 87 560 61 64 65 615 16 21 23 38 48 52 56 62 66 67 728 81 808 79 85 923 45 60

6049 114 29 279 356 80 85 87 88 90 96 411 27 28 39 51 65 80 89 658 710 56 70 83 84 92 865 85 95 918 36 44 65

7038 62 92 165 223 24 28 44 54 64 326 49 76 400 13 17 22 39 66 87 534 96 631 40 74 76 87 91 98 720 36 50 94 96 811 47 54 72 914 20 39 45 48 93 8064

తర్డ్ క్లాస్ :

4 7 11 22 31 32 47 62 63 65 75 79 82 83 85 92 94 102 08 09 13 22 24 28 38 45 49 54 58 65 69 76 79 84 96 97 202 03 05 05—ఎ 23 32 39 44 45 52 54 55 61 68 69 70 73 75 85 87 91 302 04 10 13 21 36 37 41 48 54 61 67 68 70 75 80 85 86 92 400 03 06 08 18 23 33 38 45 52 65 67 68 78 79 80 84 88 90 92 95 96 98 506 11 20 23 25 26 32 33 48 50 51 68 72 73 81 83 86 87—ఎ 91 607 08 11 19 22 25 26 30 34 40 43 50 57 59 63 66 71 77 80 81 82 92 99 702 06 07 11 12 14 15 16 18 31 33 39 40 46 47 57 59 64 69 74 77 79 82 90 94 96 804 06 08 09 10 11 12 17 19 25 28 29 30 31 32 39 41 43 45 46 48 51 55 56 68 76 78 79 81 82 84 89 95 98 902 04 07 10 11 15 21 22 25 30 32 45 48 53 55 60 63 67 68 69 73 76 84 85 95 99.

1000 04 12 15 24 28 31 37 41 46 53 71 78 87 117 18 21 28 28ఎ 29 30 35 37ఎ 39 40 45 52 54 62 68 69 71 77 82 85 214 24 37 40 44 53 58 59ఎ 64 66 70 72 76 78 93 309 10 13 37 45 52 60 65 70 72 73 80 82 84 85 87 91 94 402 05 06 08 15 16 18 26 33 36 39 41 43 44 49 55 57 60 66 87 92 94 95 505 06 11 12 15 20 32 35 38 41 51 52 57 58 60 63 68 69 70 71 87 89 90 97 98 99 604 07 27 34 35 49 62 63 64 67 69 70 73 77 82 86 90 93 95 96—ఎ 703 05—ఎ 09 14 18 21 22 23 25 27 28 29 31 34 37 43 45 49 51 53 54 58 60 62 64 67 72 81 90 93 94 99 803 14 17 20 23 39 41 49 50 53 54 57 67 70 75 77 78 79 84 86 89 90 902 15 16 20 21 25 29 30 33 37 38 39 44 48 55 57 64 73 76 84.

2009 24 28 39 45 51 52 53 58 64 65 72 80 84 91 94 95 105 09 22 28 37 40 42 46 52 53 54 55 56 59 62 63 75 76 80 81 84 92 93 200 12 14 15 16 21 22 26 27 35—ఎ 37 38 43 44 48 49 50 51 59 68 71 76 84 87 92 97 308 09 14 16 21 30 33 36 37 38 45 51 52 57 58 62 63 63ఎ 69 74 75 85 86 93 402 15 20 23 25 30 31 33 40 44 47 48 51 55 56 58 66 73 76 78 79 81 83 88 92 99 505 06 21 22 35 37 50 51 53 56 57 58 60 61 63 67 68 73 75 80 88 89 91 93 95 608 12 16 17 21 23 26 34 35 40 41 42 43 44 49 50 51 58 60 65 66 67 68 69 72 79 80 83 84 85 86 87 99 703 05 06 08 13 17 21 24 26 27 33 35 36 38 39 40 43 47 48 50 53 60 63 64 65 68 70 78 84ఎ 88 92 98 804 06 23 24 27 35 38 39 40 42 43 47 48 49 59 69 70 74 78 81 91 93 94 909 12 13 16 17 22 24 25 28 32 35 37 38 39 40 44 46 56 58 64 68 69 73 77 80 82 84 86 90 91

3011 12 14 18 21 22 26 28 31 47 50 51 53 56 58 61 62 73 74 82 87 91 94 99 103 05 10 25 26 27 31 39 40 43 44 46 55 63 64 65 66 78 79 80 81 83 85 89 90 92 93 95 96 97 204 06 08 16 18 22 27 29 37 39 50 52 56 58 62 70 71 75 80 82 85 91 92 95 300 04 06 08 09 19 20 27 28 33 35 37 40 46 52 54 55 59 62 64 65 68 72 76 78 79 82 88 92 98 406 09 10 11 15 16 17ఎ 22 26 27 31 36 43 47 50 52 62 65 66 68 72 85 86 89 93 95 97 500 17 21 24 30 40 47 49 51 52 54 58 67 71 73 80 82 94 608 13 18 28 55 56 62 64 72 94 95 97 700 03 05 06 13 19 24 28 30 34 35 41 43 46 47 49ఎ 68 69 74 76 83 87 94 97 98 800 07 09 20 22 27 28 30 31 33 34 39 44 59 66 69 70 72 73 78 82 83 84 85 86 87 89 90 91 92 93 94 97 902 12 14 19 24 28 29 36 42 69 72 81 90.

4000 03 04 06 07 10 17 22 24 27 28ఎ 38 41 43 53 57 58 59 62 64 74 75 80 83 88 90 91 92 93 95 96 101 05 11 12 15 21 23 24 32 37 43 52 53 54 59 60 68 72 76 77 79 84 85 87 88 208 09 10 12 13 14 27 28 31 36 37 38 44 47 56 58 62 67 72 83 84 88 96 99 300 01 07 08 09 10 13 17 18 23 25 26 33 35 36 39 40 41 46 47 49 51 53 57 60 61 64 65 66 67 92 94 99 401 02 04 06 08 11 12 14 17 19 27 33 34 35 37 40 42 46 47 54 60 61 62 68 70 71 72 74 75 77 78 79 80 87 90 93 96 99 500 01 03 04 09 10 13 14 34 44 45 49 52 55 57 61 62 68 70 81 96 601 02 06 21 25 33 34 47 60 62 65 66 70 74 75 80 85 86 89 92 95 97 98 702 06 09 19 20 29 32 33 34 37 38 39 43 44 45 47 48 50 51 53 57 58 61 66 74 77 78 79 80 92 94 95 96 99 804 05 13 17 21 23 24 25 26 36 39 44 46 47 51 73 79 81 82 83 88 90 94 95 908 11 13 16 22 34 42 44 47 49 55 66 67 70 78 79 84 86 89 92 96 97.

5002 13 15 19 20 26 31 33 40 42 50 57 61 132 43 44 45 48 65 68 70 82 84 91 93 94 95 99 204 06 08 20 27 31—ఎ 32 34 39 40 41 47 48 51 55 62 64 68 69 74 75 77 80 82 89 91 95 98 99 306 15 18 19 21 24 29 33 55 57 67 80 83 84 85 93 94 405 09 11 13 14 21 22 24 29 48 50 51 58 60 66 67 70 71 79 81 83 88 89 90 96 97 99 500 01 03 04 09 10 15 18 19 20 24 27 31 39.

40 46 51 ఎ 56 63 66 69 70 73 74 80 81 84 89 92ఎ 94 95 96 600 01 04 05 06 12 14 17 20 22 27 32 35 53 60 64 71 73 74 77 80 81 92 93 96 97 99 700 02 05 06 07 08 10 15 20 25 26 29 30 34 39 44 49 53 55 601 61 64 66 70 122 31 38 84 218ఎ 97 98 300 03 05 10 11 12 14 16 20 22 24 28 29 32 40 29ఎ 86ఎ 93ఎ 505 23 27 30 31 35 37 40 41 50 58 63 65 67 72 74 78 88 89 90 601 07 10 13 18ఎ 21 26 27 28 29 31 34 37 49 90 811 60.

7049 196 201 14 84 85 86 98 304 21 66 463 75ఎ 91 97ఎ 570 77 83 85ఎ 99 686 703 856ఎ 921 53ఎ.

8019 29

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు నిలిపి వేయబడినవి:

60 68 170 574 947 50 66 75 81.

1023 36 55 60 69 92 93 96 208 601 832.

3027 36 455 550 610 35 806.

4495 652.

5257 58 361 608 10 824 53 979.

6071 525 656.

7078 258ఎ 528 32 607 02 8009.

సర్టిఫికేట్లు పంపుటకు ఫీజులు:—
ప్రావిజనల్‌సాన్ సర్టిఫికేట్. రు 5.
డేట్‌ఆఫ్‌బర్త్‌ఎక్స్ట్రాక్ట్ రు: 4.
మార్క్స్‌స్టేటుమెంట్ రు: 3
మైగ్రేషన్ సర్టిఫికేటు రు: 15.

ముద్రాసులో చక్కెర ధర పెరుగుదల

ముద్రాసు, నవంబరు 10 : ఉత్తరాది రాష్ట్రాలనుండి ముద్రాసు మార్కెట్‌లో చక్కెరకు గిరాకీ పెరిగినందున, ఈ వారంలో దాని ధర కొంతమేర పెరిగింది. వారం ఆరంభంలో 100 కేజీలు రు. 225 ఉన్న పచ్చి ధర రు. 287కు వారం చివరలో పెరిగింది.

కేంద్ర పౌరసరఫరాల ముద్రాసు మార్కెట్‌లో చక్కెర ధర తక్కువగా వున్నందున, బొంబాయివంటిచోట్లనుండికొనుగోలు ఎక్కువగా జరుగుతున్నదని స్థానిక వర్తకులు చెప్పారు.

పడమటలో సీతారామ యువజన గ్రంథాలయం కార్యోద్యోగుల ఎన్నిక

విజయవాడ, నవంబరు 10: కృష్ణా జిల్లా పడమట గ్రామంలో శ్రీ సీతారామ యువజన గ్రంథాలయ కమిటీ సర్వసభ్య సమావేశం శ్రీ తోట కోటయ్య అధ్యక్షతన జరిగి శ్రీయుతులు లేమా నాగభూషణం (అధ్యక్షులు), గోపిశెట్టి వీరవెంకయ్య (ఉపాధ్యక్షులు), పురంశెట్టి వెంకటేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి,) కొమరవోలు రామస్వామి (కార్యదర్శి), తోట సుబ్బారావు (కోశాధికారి)గా ఎన్నికైనారు.

శ్రీయుతులు రామాయణపు దానయ్య, గండె సుందరరావు, శీలం కోటయ్య, వడ్డి సుబ్బారావు, బండారు గోపాలరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

రైల్వేలలో 9 కంప్యూటర్లు : త్వరలో మరొకటి ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 10: భారత రైల్వేలలో ఆలస్యమవుతున్న పద్ధతిని, ఆధునికీకరణను ప్రవేశపెట్టటంలో భాగంగా రైల్వేబోర్డు కార్యాలయంలో ఒక విద్యుత్ కంప్యూటర్‌ను ఈ నెలలో నెలకొల్పబోతున్నారు.

రైల్వేభవన్‌లోని నార్త్‌వన్ అంతస్తులో కొంత భాగాన్ని ఈ కంప్యూటర్‌ను అమర్చటానికై ఖాళీ చేశారు. గత నాలుగు నెలలుగా ఈ ఎ. బి. ఎం. కంప్యూటర్‌ను అమర్చే కార్యక్రమంలో ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

దీనితో రైల్వేలలో 10 కంప్యూటర్లు అమర్చినట్లు అవుతుంది. ఈ పదింటిలో ఆరు కంప్యూటర్లు మండలాం ప్రధాన కార్యాలయాలలోను, వారణాసిలో డీసిల్ కర్మాగారంలో ఒకటి, చిత్తరంజన్ లోకోమోటివ్ కర్మాగారంలో ఒకటి, ముద్రాసులోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో ఒకటి నెలకొల్పారు. దక్షిణ మధ్య రైల్వేలో ఒక కంప్యూటర్‌ను, సికింద్రాబాద్ వర్క్‌షాప్‌లో ఒక కంప్యూటర్‌ను నెలకొల్పాలని నిర్ణయించారు.

ఇంధన రైల్వేలో రిజర్వేషన్‌లు ఇచ్చేందుకు కంప్యూటర్‌ల ద్వారా తక్కువపెట్టటానికి సిద్ధమేనని తెలియజేసింది గా ఎ. బి. ఎం. సంస్థను రైల్వే బోర్డు కోరింది.

రైల్వేబోర్డు కార్యాలయంలో నిర్వహించిన ఈ కంప్యూటర్ నిర్వహణకు అయిదుగురు అధికారులు, నుమారు డజనుమంది సాంకేతిక సిబ్బందిని నియమించినట్లు అధికార వర్గాలవలన తెలుస్తున్నది.

ఇప్పటికే అమర్చబడిన తొమ్మిది కంప్యూటర్లవలన అయా రైల్వేలలోనూ, కార్యాలయాలలోనూ కాస్ట్ అకౌంటింగ్‌కు, జీతాల బిల్లుల తయారీకి, నూడె వాడకం లెక్కల తయారీకి పరుకుల లెక్కల తయారీకి విని యోగిస్తారు.

——:o:——

న్యూఢిల్లీ, నవంబర్ 9 : సమైక్య అరబ్ రిపబ్లిక్‌లో జాస్పరం నిల్వలు మదింపుచేసినట్లు 150000 టన్నుల ముడిజాస్పరం ఉత్పత్తిలో సహకరించవలసిందిగా కైరో నేడు ప్రతిపాదన పంపారు పరిశీలించేందుకు భారత నిపుణుల బృందం త్వరలో కైరో వెడుతుందని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

దక్షిణాది నవ విమానప్రయాణాలు

అదనపు వసతులు

ముద్రాసు, నవంబరు 10. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌వారు నవంబరు 11 నుండి అనుగు జరిగే శీతాకాలపు విమాన సర్వీసులో కొత్త సర్వీసులను దక్షిణాదిని 753 నుండి అదనంగా ఏర్పాటు చేయడానికి వీలు కలుగుతుంది.

ఈ సర్వీసులలో మరికొన్ని అంశం దక్షిణాది ప్రధాన నగరాలలో దశలోనూ విమానాలను ప్రారంభించి వేస్తారు. ప్రస్తుతం బోయింగ్ జెట్‌లను వినియోగిస్తున్నారు. రేపిన్న దక్షిణాది ప్రయాణికులు వేగంగాను, ఎక్కువ సుఖంగాను ప్రయాణం చేయగలుగుతారు.

మరొక విశేషం రాత్రిపూట ప్రయాణం సర్వీసులలో పగటి ప్రయాణికులను తీసుకువెళ్లడం, ఇందుకు రేపటి ఇంతటితో నాగపూర్ కేంద్రం కానుంది.

ముద్రాసునుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు రెండు సర్వీసుల నిర్వాలు చేశారు. రోజూ ఉదయంపూటహైదరాబాద్‌నుంచి ముద్రాసుకు ఒక సర్వీసు సాయంకాలం ముద్రాసునుంచి హైదరాబాద్‌కు ఒక సర్వీసు నిర్వాలుచేశారు. రేపిన్న ముద్రాసునుంచి బయలుదేరిన ఏయిరోకుడు ఉదయం హైదరాబాద్‌వచ్చి, ఆరోజు సాయంకాలంపు ముద్రాసు వెళ్లడానికి వసతి కలుగుతున్నది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, సా.7_00. ఆంగ్లంలో వార్తలు. ఉ 6_40. 8 00 మ. 1.30, సా 6_00రా 8_00

మంగళవారం, నవంబరు 12

హైదరాబాద్ _ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.15 భక్తి రంజని 7.15 విజయవాడ వలె 7.45 సంకీర్తనం 7.55 సూక్తి ముక్తావళి 2.30 కర్నాటక రంగవారి.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ముఖ్య ప్రకటనలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 వద్య పఠనము 7.30 చిత్రసీమ 7.45 వార్తావాహిని 8.00 మీరుకోరిన పాటలు. 8.30 కర్నాటక రంగవారి 9.30 విజయవాడ వలె 10.40 జన గణ మన.

హైదరాబాద్ బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

283.మీ

మ. 2.00 ఎల్. రాయన్న, క్లారినెట్ 2.20 ఎల్. రాయన్న : క్లారినెట్ 2.30 స్త్రీల కార్యక్రమం

రా. 8.00 మరాటీ కార్యక్రమం 8.40 ఎల్. రాయన్న : క్లారినెట్ 9.00 చిత్రవట్‌సే 10.00 శాస్త్రీయ సంగీత్ 10.30 జన గణ మన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గోటువాద్యం 7.45 సంగీత శిక్షణ.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 2.01 చిత్రతరంగిణి.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 8.00 లలిత సంగీతం 8.15 ప్రసంగం 8.40 వాద్య చిత్రము 9.30 పార్వతీ పరిణయం—హరికథ 10.35 జన గణ మన.

మద్రాసు_ఎ

60.98 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 మీనాక్షిసుందరం 8.45 గీతమంజరి 9.15 ఎన్. వేదవల్లి : వీణ.

మ. 11.30 ఆంగ్ల పాటలు 12.00 ఎన్. వేదవల్లి : వీణ 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా. 5.30 కార్మికుల కార్యక్రమం 6.45 చిత్రగానం 9.15 సంధ్యావందనం శ్రీనివాసరావు 11.00 జన గణ మన.

——:o:——

కేరళమంత్రి ఆలయ ప్రవేశం

త్రివేంద్రం, నవంబర్ 7 : కేరళ పురాతత్వ శాఖామంత్రి శ్రీ ఇంతిచ్చిబావా రామనాథి (కన్నూర్‌జిల్లా)లోని ఒక దేవాలయం ప్రవేశించి దానిని 'కలుషితం' చేశారన్న వార్త అబద్ధమని రాష్ట్ర పురాతత్వశాఖ డైరెక్టర్ నిన్న యిక్కడ ప్రకటించారు.

పొగాకు పంటలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ!

టాటా ఫైనన్ ఎత్తుతి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక వందలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ చీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.
టాటా ఫైనన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించిరి.
రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ పొగాకు పంటల మీద...అత్యధిక, మంచి పంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

ROGOR

● ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy.

భారతదేశమంతటా రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది

ఉత్తేజకరము! విప్లవాత్మక ఎవిసి తో

క్రొత్త ఫిలిప్స్ వైకింగ్-1

తేలికైన మన్నిక గల ట్రాన్సిస్టరు—దూరంలోన, దగ్గరగల కేంద్రాలన్నీ దృఢంగా, విస్పష్టంగా వినిపిస్తాయి.

సూపర్ ధర 245/-† మాత్రమే

ఎవిసి – ఆటోమెటిక్ వాల్యూం కంట్రోల్ :
షార్ట్ వేవ్ కేంద్ర ప్రసారం సిన్నగిలవీయదు: పటుతరమైన ప్రక్క కేంద్రాల వివరిత ధ్వనిని అరికట్టుతుంది.
500 ఎం.డబ్ల్యూ అవుట్‌పుట్ 10 సెం మీ. స్పీకరు, 2 అంతర్నిర్మిత ఎయిరియల్స్. (లేకపుచ్చు కొను వీడునిమిత్తం టెలిస్కోపిక్ ఎయిరియల్ లేదు).
విస్తృతమైన షా.వే. ప్రసార పరిధిపాయం (16 మీటర్లతో సహా).
ఎంతో వసతిగా లాగినంతనే తెరచుకొను బ్యాటరీ కంపార్టుమెంటు.
సూపర్ ధర రూ. 245/-† మాత్రమే.
ఈ క్రొత్త ఫిలిప్స్ వైకింగ్-1ను, తదితర ఫిలిప్స్ సోనోరామిక్ పరికరాన్ని మీ ఫిలిప్స్ విక్రయదారుని వద్ద పరీక్షించండి.
దీనికితోడు ప్రఖ్యాతిచెందిన ఫిలిప్స్ అమ్మకం తరువాత సర్వీసు గూడా!
పత్రికా ఫ్యూటీతో సహా. మిగతా వన్నులు అదనం.
బ్యాటరీలు ఇప్పుడు కేరీగా దొరకగలవు
ఫిలిప్స్ సోనోరామిక్ రేడియో ■ గొప్ప పెట్టు-గొప్ప ధ్వని

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

CMPR-20-196 TL

ఎండ్రిన్ వల్ల ప్రమాదం

నిపుణుల సంఘం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 10: ప్రస్తుతం రైతులు ఉపయోగించే క్రిమి సంహారక మందుల మిశ్రమాలలో కొన్నిటిని విరమించి వాటి స్థానే కొత్త మందులను వేయాలనీ, యీ మందులవల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదాన్ని తగ్గించడానికి యీ చర్య అవసరమనీ ప్రత్యేక నిపుణుల సంఘం సిఫార్సు చేసింది.

ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు ప్రొఫెసర్ ఎం. ఎస్. ధాకర్ అధ్యక్షతను 17 మంది సభ్యులతో కూడిన సంఘం పై సూచన చేసింది. ప్రస్తుతం దేశంలో క్రిమిసంహారానికి ఉపయోగించే వాటిలో పారథార్, ఎండ్రిన్ ప్రమాదకరమైనవని ఋజువయ్యాయనీ, ప్రపంచంలో అనేక దేశాలలో మరణాలకు పారథార్ యే బాధ్యతయని యీ సంఘం తెలియజేసింది. పారెత్, విస్డాదాన్‌వంటి విష పదార్థాల వాడకం ఎక్కువయిందనీ, ఇందువల్ల తీవ్ర పరిణామాలు ఉండగలవనీ యీ సంఘం హెచ్చరించింది.

అయితే ఇప్పుడు ఉపయోగించే రసాయనిక మందులు చవక కావడం వల్లను, దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యాను వీటి వాడకాన్ని ప్రస్తుతం పరిమితం చేయడం సమంజసం కాదనీ, కాని వీటిస్థానే ప్రమాదం లేనివాటిని ప్రవేశ పెట్టాలని సూచించింది.

ఈ లోగా యీ పదార్థాలవల్ల కలిగే ప్రమాదాలను తగ్గించడానికి కృషి జరగాలన్నారు. ఎండ్రిన్, పారథాన్ మొదలైన అధిక విష రసాయనాలను విమానాల ద్వారా చల్లడాన్ని పరిమితం చేయాలని యీ సంఘం సూచించింది.

కొత్త రసాయన మందులను ప్రవేశపెట్టడానికి శాస్త్రవేత్తలతో కేంద్ర అధికార సంస్థను ఏర్పాటు చేయాలని కూడా యీ సంఘం సూచించింది.

నాగా విద్రోహులతో శాంతి సంఘం నాయకుని చర్చలు

'చెడమా' శిబిరంలో ప్రశాంతత

కోహిమా, నవంబరు 10: విద్రోహ నాగాల శిబిరానికి అలవాంమైన 'చెడమా' గ్రామం పి. టి. ఐ. విలేఖరి సందర్శించినప్పుడు విన్న ఉదయం ప్రశాంతంగానే కనపడ్డది కాని కొంత భీతావహం, గాలివానకు ముందు కనపడే ప్రశాంతత గోచరించింది. ఈ గ్రామం భారత విద్రోహ నాగాల మధ్య అనేక శాంతి చర్చలకు ప్రధాన కేంద్రం కూడా అయింది.

ఈ గ్రామం పరిసర ప్రాంతాలలోనే విద్రోహ నాగుల అజ్ఞాత శిబిరం వున్నది. ఈ గ్రామానికి అరమైలు దూరంలోనే ఫీజో వర్గంలోని ఈ నాయకుల అపహరణ జరిగిన ప్రాంతాన్ని ఆ మూడురోజ్లు కూడలిని పి.టి.ఐ. విలేఖరి సందర్శించాడు. శాంతి పరిశీలక సంఘం కన్వీనర్ డాక్టర్ ఆరాంతోపాటు విలేఖరికి ఈ ప్రాంతాల సందర్శించే అవకాశం కలిగింది.

డాక్టర్ ఆరాం, అజ్ఞాత నాగా నాయకులలో ఈ గ్రామంలోని శాంతి శిబిరం భవనంలో రహస్యంగా చర్చలు జరిపి వారి అభిప్రాయాలను అవగాహన చేసుకున్నారు.

90 నిముషాలపాటు ఈ చర్చలు జరిగాయి. ఈ శిబిరంపై నాలుగేళ్ల క్రితం జరిగిన ఒప్పందం ప్రకారం తెల్ల జెండా ఎగురవేశారు. అప్పుడు కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరువురు అజ్ఞాత నాగా నాయకులు శ్రీయుతులు జోషిహోరి మోవిటాలు హాజరైనారు. ఇటీవల అనేక ప్రాంతాలలో విద్రోహ నాగులను అరెస్టు చేయటం వల్ల అజ్ఞాత నాయకులు ఆందోళన వెలిబుచ్చినట్లు తెలుస్తోంది.

విద్రోహ నాయకులలోని రెండువర్గాల మధ్య ఒక రకమైన సామరస్యాన్ని ఏర్పాటు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

అమెరికా రాయబారి సన్మానించారు అక్టోబర్ 31 వ తేదీన మద్రాసులోని సెయింట్ మేరీస్ చర్చిలో చరిత్రాత్మకమైన [illegible]

శ్రీకాకుళం జిల్లా తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం

ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి తాలూకాలలో శ్రీ ఆర్. విఠల్ రావు పర్యటన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబర్ 10: శ్రీకాకుళం జిల్లాలో యిటీవల తుఫాను తాకిడికి గురయిన ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి తాలూకాలలో రెవిన్యూ బోర్డు సభ్యుడు, క్షామ నివారణ కమిషనర్ శ్రీ ఆర్. విఠలరావు రెండు రోజుల పర్యటన పూర్తి గావించారు. పరదలకు గురయినవారికి సహాయం రాగలదని భావించి తోడ్పడిన కలెక్టర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రిని అభినందించి ఆయన కృషిని మెచ్చుకున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాజగోపాలరావు, జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శాసనసభ్యుడు శ్రీ కె. కృష్ణమూర్తి, శాసన సభ్యుడు శ్రీ ఎన్. రామనాయుడు, జిల్లా అధికారులు పర్యటనలో శ్రీ విఠల్‌రావు వెంట ఉన్నారు.

తుఫాను తాకిడికి వల్ల నష్టపోయినవారికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు కోరినరీతి సహాయం అందచేయవలసిందిగా కలెక్టరుకు చెప్పారు.

ఇళ్లు కూలిపోయినవారికి, యిళ్లు దెబ్బతిన్న వారికి రూ. 50 నుంచి 200 ల వరకు అవసరాన్నను సరించి ఇవ్వవలసిందిగా కలెక్టరును ఆదేశించారు. గ్రామాలలో యీ సహాయ కార్యక్రమాన్ని కలెక్టరు ప్రారంభించివున్నారు. దెబ్బతిన్న రైతులకు విరణతో బుణాలు యివ్వవలసిందని కూడా ఆదేశించారు. ఇబ్బందికి గురయిన పారిజనులకు, జాలరులకు ఉచితంగా ధాన్యం అందచేయాలన్నారు.

నరసన్నపేట, పాతపట్నం తదితర ప్రాంతాలలో సేకరించిన వత్తుగ్రాసాన్ని అందచేయాలన్నారు.

రోడ్లకు పడిన గళ్ళను సత్వరమే పూడ్చి, దెబ్బతిన్న వంతెనలకు అడ్డు కట్టలు పాసి మామూలు రాకపోకలు సాగే విధంగా పి. డబ్ల్యు. డి., జిల్లా పరిషత్ ఇంజనీర్లు చూడాలన్నారు. ప్రజలనుంచి వచ్చే విజ్ఞప్తులను జిల్లా కలెక్టరు పరిశీలించాలి.

కొబ్బరి తోటలకు రెమిషను యివ్వాలి. ముందు అధికారులనుంచి అంచనాలు మంజూరయి రాకుండా దెబ్బతిన్న పాటశాల భవనాలన్నిటిని బాగు చేయించవలసిందిగా జిల్లా పరిషత్‌ను, పంచాయితీ సమితిని శ్రీ విఠల్ రావు ఆదేశించారు.

ఇసుకమేటలనుచక్కదిద్దడానికిజిల్లాపరిషత్ బుల్‌డోజర్లను ఉపయోగించారు. ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి తాలూకాలలో తుఫాను తాకిడికి గురయిన వారికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కోరారు. సహాయ కార్యక్రమాల అమలుకోసం ఇతర తాలూకాలనుంచి పై మూడు తాలూకాలకు కొంత సిబ్బందిని తరలించాలన్న కలెక్టరు అభ్యర్థనను మంజూరు చేశారు. శ్రీకాకుళం ఆర్.డి.ఒ. ఇచ్ఛాపురంలో ఉండి పని చేస్తారు.

అగ్గిపుల్లల పరిశ్రమ సమస్య

మధురై, నవంబర్ 10: అగ్గిపెట్టెల ఉత్పత్తి ఎక్కువ చేయడానికి యాంత్రిక పరిశ్రమలకు అనుమతించడం వల్ల చిన్నతరహా నిప్పు పెట్టెల ఉత్పత్తిదారుల సంఘం వారు తమ నిరసనను తెలియజేశారు. కుటీర పరిశ్రమను దెబ్బ తీస్తుందన్నారు.

యంత్రాల ద్వారా చేసే ఉత్పత్తిని తగ్గించవలసిందిగా కోరారు.

యు. పి. విశ్వవిద్యాలయాల్లో అల్లర్లు: గోపాలరెడ్డి విచారం

త్వరలో పరిస్థితులు మామూలు స్థాయికి రాగలవని గవర్నర్ ఆశాభావం

లక్నో, నవంబర్ 10:

బెనారస్, అల్లాబాద్ విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల అల్లర్లవల్ల ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాలరెడ్డి విచారం వ్యక్తంచేశారు. ఆ రెండు విశ్వవిద్యాలయాలలోనూ పరిస్థితులు త్వరలో మామూలు స్థాయికి రాగలవన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

వారణాసికి తాము స్వయంగా వెళ్లి, విశ్వవిద్యాలయంలో ఏర్పడిన వివారకర పరిస్థితిని తెలుసుకున్నామనీ, ఇతరచోట్ల నడిచిన కథకు ఆ పరిస్థితికి తేడా లేదనీ, చదువు యందు శ్రద్ధగల అధిక సంఖ్యాకులైన విద్యార్థులపై అల్పసంఖ్యాకులైన విద్యార్థులు దాష్టీకం చెలాయించి, విద్యా వ్యాసంగాన్ని పాడు చేస్తున్నారనీ కూడా డాక్టర్ గోపాలరెడ్డి 7 వ తేదీన ఇక్కడ ఐ. టి. కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

"మనది ప్రజాస్వామిక వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో విశాల దృక్పథం అవసరం. ఇతరుల అభిప్రాయాలను తెలుసుకుని, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకునే శక్తి ఉండాలి." అని కూడా గవర్నర్ చెప్పారు.

కాశీ విశ్వవిద్యాలయాన్ని మూసివేయరు

బెనారస్ విశ్వవిద్యాలయాన్ని మూసివేయవలసిందిగా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి సలహా భవ్యబడినట్లు ఒక వార్తా సంస్థ తెల్పగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను విశ్వవిద్యాలయం అధికారులు నిన్న ఖండించారు.

విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి నిన్న జారీ చేసిన ఒక ప్రతికా ప్రకటనలో ఇలా తెలియజేశారు: "విశ్వవిద్యాలయాన్ని మూసివేయవలసిందిగా జిల్లా అధికారులనుంచి గాని, కేంద్రంనుంచిగాని ఎలాంటి సలహా రాలేదు. విశ్వవిద్యాలయం తెరచే ఉంటుంది. తరగతులు మామూలు ప్రకారం కొనసాగుతాయి. పరిస్థితి శీఘ్రంగా మామూలుస్థాయికి వస్తున్నది. విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు, జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నారు."

జిల్లా మేజస్ట్రేట్ ప్రకటన

పరిస్థితి మామూలు స్థాయికి రాగానే బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంనుంచి పోలీసు, పి. ఎ. సి. దళాలను క్రమేపీ ఉపసంహరించడం జరుగుతుందని జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఆర్. బి. సక్సేనా నిన్న రాత్రి ప్రకటించారు.

అప్పుడే రోడ్లనుంచి, యాంఫీ థియేటర్ నుంచి, తదితర చోట్లనుంచి పోలీసులను, పి. ఎ. సి. సిబ్బందిని ఉపసంహరించారు. విద్యుత్ కేంద్రం, నీటి సరఫరా కేంద్రం, విమాన్రాశయం, రెబిపోస్ ఎస్టేంజి, ఉపాధ్యక్షుని నివాస భవనం, సెంట్రల్ ఆఫీసు బిస్ సార్టర్ ఆఫీసులవద్ద మాత్రమే ఇప్పుడు పోలీసులు కాపలా కాస్తున్నారు.

పోలీసు, పి. ఎ. సి. సిబ్బంది గస్తీ ఉపసంహరించారు.

విశ్వవిద్యాలయంలో కొన్నిచోట్ల మాత్రమే కొద్దికాలంవరకు పోలీసు, పి. ఎ. సి. సిబ్బందిని కాపలా ఉంచదలచామనీ, పరిస్థితి మామూలు స్థాయికి రాగానే ఆ చోట్లనుంచి కూడా క్రమేపీ వారిని ఉపసంహరించడం జరుగుతుందనీ జిల్లా మేజిస్ట్రేట్ పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

విద్యార్థి నాయకుల పిలుపు

విశ్వవిద్యాలయంలో పోలీసుల జోక్యానికి నిరసనగా నవంబరు 11 వ తేదీన 'దుర్దినం' పాటించవలసిందనిబహిష్కరించబడిన ముగ్గురు విద్యార్థి నాయకులు పిలుపు ఇచ్చారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, తరగతులకు గైరు హాజరు కావలసిందని కూడా వారు విద్యార్థులకు సూచించారు..

ఈ లోగా విశ్వవిద్యాలయం కోర్టు సభ్యుడు శ్రీ అనంతేశ్వర్ సింహా రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌కు ఒక విజ్ఞప్తిచేస్తూ, పి. ఎ. సి. సిబ్బంది నీడను తరగతులు నిర్వహిస్తూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ అమర్‌చంద్ జోషి జరుపుతున్న "ప్రజాస్వామిక వ్యతిరేక ప్రయోగాన్ని నిర్వీర్యపరచవలసిందిగా కోరారు. ప్రజాస్వామ్యం, విద్యా సంస్థల చరిత్రలో ఇది అపూర్వమైన ప్రయోగమని కూడా ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయంలో మామూలు పరిస్థితిని పునరుద్ధరించేందుకు విశ్వవిద్యాలయాన్ని మూసివేసి, బహిష్కరణ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ, జిల్లా కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు ప్రకటనలుచేశాయి. డాక్టర్ జోషిని ఉపాధ్యక్ష పదవినుంచి తొలగించాలని కూడా ఆ పార్టీలు విజ్ఞప్తి చేశాయి.

అల్లాబాద్ విశ్వవిద్యాలయం పరిస్థితి

అల్లాబాద్, నవంబరు 10 [illegible] విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. పి. మెహిలీ, ఆ విశ్వవిద్యాలయంలో పరిస్థితి [illegible] జరుపుతున్నారు.

క్రీడారంగం:

గ్రాబ్నెర్‌పై కృష్ణన్ ఘనవిజయం

డేవిస్ కప్ అంతర్మండలం ఫైనల్స్ సింగిల్స్‌లో అమెరికాతో భారత్ సమవుజ్జీ

సాన్‌జువాన్, నవంబరు 10: భారత టెన్నిస్ తార అనేక సంవత్సరాలుగా అంతర్జాతీయ టెన్నిస్ రంగంలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 31 సం. ఆ రామనాథన్ కృష్ణన్ అమెరికన్ ప్రత్యర్థి గ్రాబ్నెర్ మీద ఘన విజయం సాధించి డేవిస్ కప్ టెన్నిస్ పోటీలో ఒక చరిత్రాత్మకమైన ఆటను చూపించాడు.

నిన్న సాయంకాలం డేవిస్ కప్ అంతర్మండలం టెన్నిస్ ఫైనల్స్‌లోకృష్ణన్ గ్రాబ్నెర్‌పై 7—5, 4—6, 6—2, 6—2 లతో గెలుపు చూరగొని భారత్ అమెరికాల బలాబలాలను 1—1 చేశాడు. ప్రేమ్‌జిత్‌లాల్ తన బలమైన ప్రత్యర్థిపై గట్టి పోరాటం సలిపి వోడి పోయిన సంగతి తెలిసినదే.

ప్రేమ్‌జిత్ పై ఏషి 6—2, 5—7, 6—2, 6—4 లలో గెలుపు సాధించాడు.

కృష్ణన్ మొదటినుంచి అతి లాఘవంగా ఆడాడు. ప్రత్యర్థి చేత అనేక తప్పులు చేయించాడు. తొలి సర్వీసును రెండుసార్లు ఏషి వమ్ము చేశాడు. గట్టిగా ఆడి విజయాన్ని చూరగొన్న ఏషి పై లాల్ తన అభిప్రాయం వెలిబుచ్చుతూ "అతను నాకన్న పై చేయి" అని అంగీకరించాడు. తొలి సెట్‌లో నేను ఏషి సర్వీసును ఎలాఎదుర్కొందామాలని పరిశీలనగా చూస్తూ ఆడాను. దరిమిలా రెండు సెట్‌లలోను అతని సర్వీసును ఎదుర్కొన్నాను కూడా. కాని ఆటు తర్వాత యిక నా వల్ల కాలేదు అన్నాడు. అయితే యీ భారతీయుడు ఒక సెట్ గెలిచాడు. అది విశేషం.

కృష్ణన్ గెలుపు భారత్ టెన్నిస్ ఫాన్స్‌కి గొప్ప సంతోషాన్ని యిచ్చింది. భారతీయ టీముకు మానసిక బలం చేకూరింది. నేటి డబుల్స్ మ్యాచ్ 'అటా యిటా?' అన్న మీమాంస కూడా యేర్పడింది. డబుల్స్ మ్యాచ్‌లో అమెరికా స్టాన్‌స్మిత్ బాబ్ లట్జ్‌లను పంపుతున్నది. భారత్ కృష్ణన్, ముఖర్జీలను దింపుతున్నది.

—:o:—

చైనా పాకిస్తాన్‌లపై దండయాత్ర

భారత్‌పై చైనా సైన్యాధికారి ఆరోపణ

హాంగ్‌కాంగ్, నవంబరు 9: భారత దేశం, చైనా పాకిస్తాన్ భూభాగాలపై పదే పదే దాడి చేస్తున్నదని చైనా సైన్యాధికారి జనరల్ హువాంగ్‌యంగ్ షెంగ్ నిన్న ఆరోపించారు.

పాకిస్తాన్ సైన్యాధికారి జనరల్ ఆఘా మహమద్ యహ్యాఖాన్ గౌరవార్థం పెకింగ్‌లో జరిగిన సభలో జనరల్ హువాంగ్ మాట్లాడుతూ ప్రపంచాన్ని పునర్విభజించే ప్రయత్నంలో అమెరికా సామ్రాజ్యవాదులు ఆధునిక రివిజనిస్టులు తమ సహకారాన్ని పెంపొందించుకొంటున్నారని కూడా ఆరోపించారు.

చైనా, పాకిస్తాన్ భూభాగాలపైన పదే పదే దాడి జరుపుతూ ఆ రెండు దేశాల భద్రతకు ముప్పుగా పరిణమించిన బాలిలో అభివృద్ధి నిరోధకులకు అమెరికా, రష్యాలు ఇతోధికంగా సైనిక, ఆర్థిక సహాయం చేస్తున్నాయని కూడా ఆయన నిందించారు.

—:o:—

తుఫాన్ బాధితులకు ఒరిస్సా సహాయం

కటక్, నవంబర్ 10: ఇటీవల తుఫాను తాకిడికి గురయిన గంజాం, పూరీ జిల్లాల్లో గృహ నిర్మాణ కార్యక్రమాలకు ఒరిస్సా ప్రభుత్వం 22.25 లక్షలు విడుదల చేసింది.

తుఫానులో గంజాం జిల్లాలో 36 మంది, పూరీ జిల్లాలో 33 మంది, కటక్ జిల్లాలో ముగ్గురు మరణించారు.

సినిమాలలో అసభ్యత

పత్రికల విమర్శపై జోహార్ ప్రతి విమర్శ

బొంబాయి, నవంబర్ 10: దొంగతనాలు దోపిడీలు లైంగికోద్రేకాలు నూపించేటి చిత్రాలను ఎక్కువగా విమర్శిస్తూ వ్రాయబడే సమీక్షలను, వార్తలను,సంపాదకులను, పత్రికలను నటుడు, ఇండియన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నిశితంగా ఖండించారు.

మ్యూజియంలో దొంగతనాలకు "హాట్ టు స్టీల్ ఎ మిలియన్" చిత్రం కారణమైందన్న వార్తపై పత్రికలు చేస్తున్న ఆడావుడి అర్థం లేదని వి. ఎన్. జోహార్ అన్నారు. అదే చిత్రాన్ని చూసిన మిలియన్ మంది ప్రేక్షకుల సంగతి ఏమిటి? వారంతా దొంగతనాలు చేస్తున్నారా? ఒక్కడు దొంగతనం చేస్తే దాని పై చిత్రాలను దుయ్యబట్టడం సబబా? అని అడిగారు.

మన సంపాదకులు సంపాదకీయాలు వ్రాసేవారు అసభ్య చిత్రాలంటే సంభ్రమాశ్చర్యాలు వెలిబుచ్చుతున్నారు. కాని దేశంలో విచ్చలవిడిగా వున్న పేదరికం, అవిద్య, మోసం మొదలైన అసభ్యాల సంగతి ఏమిటి? వీటిని వేలాది టూరిస్టులు కూడా చూస్తున్నారే, వేలాది మంది జనం ఒకే గదిలో జీవితమంతా గడుపుతారే. వారి సంగతి ఏమిటి? నున స్త్రీలంతా బహిరంగంగా స్నానాలు చేస్తారే దాని మాటేమిటి? దేవాలయాల్లో బూతు బొమ్మల మాటేమిటి? అంతేకాదు దేశంలో వున్నంరగొండితనంఅనేదీ వీటిమాటేమిటి? అని ప్రశ్నించారు. నాయకులలోని అవినీతి కన్నా అసభ్యత ఏమిటి? అన్నారు.

మద్రాసుకు మైసూరు విద్యుత్ సరఫరా

మద్రాసు, నవంబరు 10: మైసూరు నుంచి విద్యుత్ సరఫరా ను పొందే ఒప్పందాన్ని వచ్చే జూన్ ఆఖరువరకు పొడిగించవలసిందిగా మద్రాసు ప్రభుత్వం మైసూరు ప్రభుత్వాన్ని కోరింది. పై ఒడంబడిక మామూలుగా ఈ సంవత్సరాంతానికి పూర్తి అవుతుంది.

బొంబాయి, నవంబరు 10: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేక విమానంలో నేటి ఉదయం బొంబాయినుంచి ఢిల్లీ వెళ్లారు.

గవర్నర్ డాక్టర్ పి.వి. చరియన్, ముఖ్యమంత్రి వి. పి. నాయక్, ఇతర ఉన్నతాధికారులు ప్రధాన మంత్రికి వీడ్కోలు చెప్పారు.

వివరిస్తూ, విద్యార్థి సమూహం మూయర్ కళాశాలలో కూడా ప్రవేశించి, రాళ్లు రువ్వారని తెల్పారు. జంతుశాస్త్రం, గణితం, రసాయనిక శాస్త్రాల శాఖల భవనాలపై విద్యార్థులు రాళ్లు రువ్వి కిటికీల అద్దాలు పగులగొట్టారనీ, తరగతుల నిర్వహణ అసాధ్యమైపోయిందనీ కూడా ఆయన వివరించారు.

విద్యార్థుల అల్లర్ల మూలంగా, కొన్ని గంటలుపులు సగలిపోవడం వలన విశ్వవిద్యాలయం అస్తులకు బాగా నష్టం కలిగిందనీ, ఆ తలుపులు చాలా విలువైనవనీ శ్రీ మెహిలీ తెల్పారు.

సాధ్యమైనంత త్వరలో మామూలు పరిస్థితులను పునరుద్ధరించడానికి విశ్వవిద్యాలయం ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. తాము చేసిన హెచ్చరికను రవుడీ శక్తులు పెడచెవిన బెట్టినవనీ, వారిపై కటిన చర్యలు తీసుకొనవలసివస్తుందనీ కూడా ఆయన తెల్పారు.

నవంబర్ 14 న కేరళ విద్యార్థుల సమ్మె

తిరువేంద్రం, నవంబరు 10: ప్రస్తుతం రాష్ట్ర శాసన సభ ముందు ఉన్న విశ్వవిద్యాలయం బిల్లులోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ, కేరళలోని కళాశాలల విద్యార్థులు రేపు 14 వ తేదీ పార్శ్వతిక సమ్మె జరుపుతున్నారు.

హార్టికల్చరిస్ట్ కావలెను

ఎన్నిక కాబడిన అభ్యర్థి సికింద్రాబాదు హెడ్ కార్టర్సుతో అవుడవుడు ప్రచార సంబంధమైన సినిమా వ్యాన్‌తో గ్రామాలు పర్యటిస్తూ ఉంటేనీ అతిథి గృహంలో, అద్దె భవనములలో, ఫ్యాక్టరీ మరియు యితర స్థలములలోను లాన్సు, తోటల, పార్కులు వేయుట, పెంచుటయందు సహాయము చేయవలయును. మొత్తము జీతము నెలకు రూ. 400/

ఉద్యోగమునకు విధిగా హార్టికల్చర్ మరియు లాండ్ స్కేప్ గార్డనింగ్ యందు మంచి అనుభవము కావలెను హార్టికల్చర్‌లో డిగ్రీ కలిగి, తెలుగు పరిజ్ఞానము కల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును 30 – 45 సంవత్సరాల వయస్సు కలిగి, గార్డెన్స్ వేయుట, పెంచుటలో 5 సంవత్సరాల అనుభవము కలిగియున్న అభ్యర్థులు, పదిరోజుల లోపల పనిని, అనుభవము, కాలసిన జీతము మొదలగు పూర్తి వివరములతో పోస్టు బాక్స్ నెం 1589, డిపార్టుమెంట్ సి. ఎఫ్ /హెచ్, సికింద్రాబాదు-3 కు దరఖాస్తు చేయగలరు.



దాని మీద జాన్సన్స్* బెల్లడొనా ప్లాస్టర్ అంటించండి

వెంటనే ఉపశమనము కలుగుతుంది!

వీపు నొప్పి, ఎదిగే కురుపులు, కండరములలో పట్టు, సందులలో వాపు, వీటికి అత్యుత్తమమైనది

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్ అంటించుటకు తయారుగా వుంటుంది. దానిని వేడి చేయనక్కర్లేదు, చేత గడ్డ మీద పట్టించనక్కర్లేదు. దాని మీద వున్న ప్లాస్టిక్ కాగితమును తీసి, బాధగల భాగము మీద ప్లాస్టర్‌ను అంటించండి. బెల్లడొనా ప్లాస్టర్ వెంటనే వేడి పెట్టి నివారణ కలిగిస్తుంది, హాయి నిస్తుంది! ప్లాస్టర్ మీద వున్న రంధ్రముల వలన చర్మము మీద గాలి తగులుటకు వీలుగా వుంటుంది.

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్‌ను ఎల్లప్పుడూ ఇంట్లో సిద్ధంగా వుంచుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 30 ఫోర్టెట్ స్ట్రీట్, బొంబాయి-26 *ట్రేడ్‌మార్కు. © J&J India 68



ప్రత్తిలో ప్రత్యేకతలు

పాప్లిన్‌లు
షర్టింగులు: స్ట్రిప్, చెక్, పైజామా
దోతులు: ప్రొటెనం, రాజా స్పెషల్
మెర్సిరైజ్డ్ లాన్: 5531
సూటింగులు: గాబర్డీన్
ప్రింటులు: ప్రింటెడ్ లాన్‌లు, వాయిల్లు, పాప్లిన్‌లు
నేసిన రంగుల బూటాలు:
2x2 లినో మరియు బూటాలలో పాన్సీ ఫుల్ వాయిల్లు

SANFORIZED
TEBILIZED * AND TEBILIZED DOUBLE TESTED
★ REGISTERED USERS.

అరవింద్ మిల్స్ లిమిటెడ్, అహమ్మదాబాద్

LALBHAI GROUP

A-10-68

భరణాల సమస్య

సంస్థానాధీశుల వైఖరి మార్పు లేదు

మాజీ సంస్థానాధీశుల సంఘం ప్రకటన

బొంబాయి నవంబర్ 10

మాజీ సంస్థానాధీశులకు భరణాలు, హక్కుల సమస్యకు సంబంధించిన ఒప్పందాలలో మార్పు చేయడం న్యాయ సమ్మతం కాదన్న తమ వైఖరిని మాజీ సంస్థానాధీశుల సంఘం నిన్న పునరుద్ఘాటించింది.

బరోడామహారాజు అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది. సమావేశానంతరం పార్లమెంటు సభ్యుడు, ధ్రాంగధర మహారాజా శ్రీ మేఘరాజాజీ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, తాము స్పష్టమైన నిర్ణయం తీసుకున్నామని, ఈ వైఖరిలో మార్పు అవసరం ఏమీ లేదని, ఇది కొనసాగుతుందని అన్నారు.

"ఇది రాజభరణాలు, హక్కులకు సంబంధించిన సమస్య కాదు. సంస్థానాల విలీనం సమయంలో మాకు యిచ్చిన మాట, వాగ్దానానికి సంబంధించిన సమస్య అని ఆయన పేర్కొన్నారు.

బరోడా గవర్నర్‌కు కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌నుంచి ఒక లేఖ అందినదని, బరోడా మహారాజు, దేశీయాంగమంత్రి కలుసుకుంటారని, దీనికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదని ఆయన చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని మాజీ సంస్థానాధీశులకు వివరించేందుకు ప్రాంతీయ స్థాయి సంప్రతింపులు జరపాలని తమ సంఘం నిశ్చయించినట్లు ఆయనతెలిపారు. బహుశా అహమ్మదాబాద్‌లోను, భోపాల్‌లోను అలాంటి ప్రాంతీయ సమావేశాలు జరుగుతాయి.

ఈ ప్రాంతీయ సంప్రతింపుల అనంతరం వచ్చే ఏడాది జనవరిలోగాని, ఫిబ్రవరిలోగాని, ఈ సంఘం సమావేశమవుతుందని ఆయన చెప్పారు.

ప్రతి సంస్థానాధీశుడు వ్యక్తిగతంగా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చారని ఆయన అన్నారు. ఈ ఒప్పందాలకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని మాజీ సంస్థానాధీశులు కోరుతున్నారని ఆయన వివరించారు.

"ఆ ఒప్పందంపై ప్రతి సంస్థానాధీశుడు ఇష్టపూర్వకంగా సంతకాలు చేశారు. దేశశ్రేయస్సు దృష్ట్యా సహకరించవలసిందిగా వారిని కోరడం జరిగింది. దానికి వారు సంతోషంతో అంగీకరించారు. అప్పుడు ఈ ఒప్పందాలను కాదంటే ప్రజలు మాట్లాడుకుంటారు ఏమి ప్రయోజనం? అని [illegible] అన్నారు.